నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

మరి కొద్ది గంటల్లో ఎస్ఎస్ఎల్వీ - డీ2 ప్రయోగం.. ఏర్పాట్లు పూర్తి చేసిన ఇస్రో

అమరావతి, ఫిబ్రవరి 9: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఎస్ఎస్ఎల్వీ -డీ 2 స్మాల్ శాటిలైట్ లాంచర్ నింగిలోకి మరికొద్ది గంటల్లో దూసుకెళ్లనుంది. శుక్రవారం ఉదయం 9.18 గంటలకు లాంచర్‌ను ప్రయోగించేందుకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. రాకెట్‌కు చివరి విడత తనిఖీలు నిర్వహించి ప్రయోగానికి ఏడు గంటల ముందు అంటే శుక్రవారం తెల్లవారుజాము 2.18 గంటలకు కౌంట్‌డౌన్‌ను ప్రారంభించనున్నారు.

ఈ లాంచర్‌లో ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్, జానుస్-01, ఆజాదీశాట్-02 అనే మూడు చిన్న తరహా ఉపగ్రహాలను ఇస్రో రోదసిలోకి పంపనున్నది. గత సంవత్సరం ఆగస్టు 7న ప్రయోగించిన ఎస్ఎస్ఎల్వీ -డీ1 మిషన్ రాకెట్‌ని రెండవ దశ వేరుచేసే సమయంలో సాంకేతిక కారణాలతో ప్రయోగం విఫలమైంది.

ఆరు నెలల తర్వాత ఎస్ఎస్ఎల్వీ -డీ 2 పేరుతో మరో ప్రయోగానికి శ్రీకారం చుట్టి రేపు రోదసిలోకి రాకెట్‌ను పంపేందుకు ఏర్పాట్లు చేసింది. 34 మీటర్ల పొడవు ,రెండు మీటర్ల వ్యాసం కలిగిన ఈ రాకెట్ 120 టన్నుల లిఫ్ట్-ఆఫ్ ద్రవ్యరాశిని కలిగి ఉందని అధికారులు తెలిపారు.

హైదరాబాద్ శుక్రవారం 10-2-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 142 పేజీలు:6 వెల: రూ.1/-

తెలంగాణలో మొదలైన కరెంట్ కష్టాలు

హైదరాబాద్ ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణలో కరెంట్ కోతలు విపరీతమయ్యాయి. విద్యుత్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో.. తెలియని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ సమస్య పరిస్కరించాలని ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు ప్రతిరోజూ ధర్నా చేస్తున్నారు. ఓ వైపు అధినేత కేసీఆర్ తెలంగాణలో అమలవుతున్న 24 గంటల విద్యుత్ ను దేశ వ్యాప్తంగా చేస్తామని హామీలు ఇస్తున్నారు. కానీ తెలంగాణలో మాత్రం కనీసం 6 గంటలు కూడా ప్రసారం కావడం లేదని రైతులు వాపోతున్నారు.ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలను కొందరు రైతులు నిలదీస్తున్నారు. విద్యుత్ సరఫరాపై ఫోన్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు ఎమ్మెల్యేలు ఇది వచ్చే ఎన్నికలకు ఎఫెక్ట్ పడుతుందా? అని చర్చించుకుంటున్నారు. తెలంగాణలో మొన్నటి వరకు విద్యుత్ సమస్య లేదు. 24 గంటలు సాఫీగానే సాగింది. కానీ సరిగ్గా ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ అంతరాయం ఏర్పడడం ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారింది. అసలై బీఆర్ఎస్ ఇచ్చిన కొన్ని హామీలు నెరవేరలేదని కొందరు ఆయా నియోజకవర్గాల్లో మంత్రులను సైతం నిలదీస్తున్నారు. కొందరిని తరిమికొడుతున్నారు కూడా. ఇలాంటి తరుణంలో ఇప్పుడు కరెంట్ కోతలు ఉండడంతో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది.మరి కొద్ది నెలల్లోనే ఎన్నికలు ఉండడంతో ఎమ్మెల్యేలు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ సమయంలో రైతులు కరెంట్ కోతలపై నిలదీస్తున్నారు. ఇక నియోజకవర్గాల్లోకి రాని వారికి ఫోన్లు చేసి కరెంట్ సమస్యపై అడుగుతున్నారు. గ్రామాల్లో నిత్యం కరెంట్ కోతలు ఉంటున్నాయని సమయ పాల లేకుండా కరెంట్ ను కట్ చేస్తున్నారని అంటున్నారు. ఈ విషయంలో హామీ ఇచ్చేంత వరకు పట్టుబడుతున్నారు.ఇదిలా ఉండగా ఫిబ్రవరిలోనే కరెంట్ కోతలు ఇలా ఉంటే వచ్చే మే వరకు పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. మార్కెట్లో విద్యుత్ ఉత్పత్తికి వినియోగానికి భారీ తేడా ఉంది. దీంతో కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని విద్యుత్ అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం కరెంట్ కొనుగోలు చేయాలంటే ముందుగా డబ్బులు చెల్లించాలి. కానీ డిస్కంలు ఆర్థిక సమస్యతో కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో సాధ్యం కావడం లేదు. మరోవైపు ఏసీడీ చార్జీల పేరుతో వినియోగదారులపై భారం మోపుతోంది. అయితే ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి ప్రభుత్వం ఎటువంటి హామీ ఇస్తుందో చూడాలి.

పేపర్ లీక్‌పై నిరుద్యోగుల నిరసన.. పోలీసులు లాఠీచార్జ్

హైదరాబాద్, ఫిబ్రవరి 9: పోటీ పరీక్షల పేపర్ లీక్‌పై నిరుద్యోగులు నిరసనలు చేస్తున్నారు. సీబీఐ దర్యాప్తు కోసం డిమాండ్ చేస్తున్నారు. అయితే నిరసనకారులతో ఘర్షణ నేపథ్యంలో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. బీజేపీ పాలిత ఉత్తరాఖండ్‌లో ఈ సంఘటన జరిగింది. ఉత్తరాఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుకేపీఎస్సీ) రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలపై నిరుద్యోగ అభ్యర్థులు మండిపడుతున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన గ్రాడ్యుయేషన్ స్థాయి పరీక్షతోపాటు పలు పోటీ పరీక్షల పేపర్లు లీక్ కావడంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తారు. గత కొన్ని రోజులుగా రాజధాని డెహ్రాడూన్‌లో బైఠాయించి నిరసనలు చేస్తున్నారు.

కాగా, గురువారం పోలీసులు, నిరసన చేస్తున్న నిరుద్యోగుల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో నిరసనకారులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. ఈ నేపథ్యంలో పోలీసులు లాఠీచార్జ్ చేసి వారిని చెదరగొట్టారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

మరోవైపు పేపర్ లీక్‌కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే రిక్రూట్‌మెంట్ పరీక్షల కోసం త్వరలో 'యాంటీ కాపీయింగ్ లా' పేరుతో కొత్త చట్టం తెస్తామని చెప్పారు. రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో మోసాలకు పాల్పడే అభ్యర్థులను ఈ చట్టం కింద పదేళ్లు నిషేధిస్తామని వెల్లడించారు.

మృతురాలికి నివాళ్లు అర్పించిన పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 9 (నేటినిజం ప్రతినిధి) :చంద్రుగొండ మండల కేంద్రానికి చెందిన సారపల్లి శేఖర్ భార్య చనిపోగా ఆమె మృతదేహాన్ని సందర్శించి ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాళ్లర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళ్లర్పించిన వారిలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ ముప్పా విజయబాబు, అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ, అంకిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



ధరణిని రద్దు చేయడం, ప్రగతి భవన్‌ను బద్దలు కొట్టడమే కాంగ్రెస్ విధానామా..? కేటీఆర్ సూటి ప్రశ్న

హైదరాబాద్, ఫిబ్రవరి 9: ధరణి పోర్టల్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు చేసిన ఆరోపణలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ధరణిని రద్దు చేయడం.. ప్రగతి భవన్‌ను బద్దలు కొట్టడం, బాంబులతో పేల్చేయాలనడం కాంగ్రెస్ విధానామా? అని కేటీఆర్ కాంగ్రెస్ సభ్యులను సూటిగా ప్రశ్నించారు. శాసనసభలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ధరణి పోర్టల్‌తో రైతులు సంతోషంగా ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. గత ఆరేండ్లలో 30 లక్షల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అయితే, ఈ ఏడాదిన్నర కాలంలోనే 23 లక్షల 92 వేల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అయ్యాయి. అన్నిసవ్యంగా జరిగితే ఎవరూ మాట్లాడరు. ఎక్కడో ఒక చిన్న లోపం జరిగితే భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారు. ఒకట్రెండు లోపాలు జరిగితే రాష్ట్రమంతా గందరగోళం నెలకొందని చెప్పడం సరికాదన్నారు. ధరణిని రద్దు చేస్తామని పార్టీ అధ్యక్షుడు చెప్తున్నాడు. ధరణిని రద్దు చేయడం పార్టీ విధానమే అయితే.. పార్టీ పరంగా చెప్పండి. ధరణి వల్ల రైతులకు ఏ లాభం లేదు.. రద్దు చేస్తామని చెప్పండి. కాంగ్రెస్ హయాంలో లంచం లేకుండా రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు చేయకుండా రైతులను రాక్షసంగా ఇబ్బంది పెట్టినట్లే ఇప్పుడు కూడా ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాం అని శ్రీధర్ బాబు చెప్పదలుచుకున్నారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులను పీడించడం, వారి పట్ల కర్కశకంగా వ్యవహరించడమే మా విధానం అని ఆయన చెప్పదలుచుకున్నారా..? రెవెన్యూ వ్యవస్థలో లంచగొండితనం ఉండాలనేది వారి విధానం అయితే చెప్పమనండి. ఆధారాలు లేకుండా నిందారోపణలు చేయడం సరికాదు. శాసనసభను, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడొద్దని కేటీఆర్ సూచించారు.

వాళ్ల అధ్యక్షుడేమో ధరణి రద్దు చేస్తా అని ప్రకటనలు చేస్తాడు. మా అధ్యక్షుడు అలా మాట్లాడలేదని శ్రీధర్ బాబు చెబుతున్నాడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అరాచకం సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులను ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎన్నికల్లో వారికి డిపాజిట్లు కూడా రావడం లేదు. ప్రగతి భవన్‌ను పేల్చేయాలని వారి అధ్యక్షుడు దుర్మార్గంగా మాట్లాడుతున్నాడు. ఆ వ్యాఖ్యలను సమర్థిస్తూ ఇక్కడ వారి సభ్యురాలు మాట్లాడుతారు. అసలు కాంగ్రెస్ పార్టీకి ఒక వైఖరి అంటూ ఉందా? లేదా స్పష్టం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అధ్యక్షుడికి, నాయకులకు సమన్వయం లేకపోతే మాకు సంబంధం లేదు. ధరణిని ఎత్తివేయడం మా ఉద్దేశమా? ప్రగతి భవన్‌ను బాంబులతో పేల్చేయాలనడం ఒక సిద్ధాంతమా..? ఇది కాంగ్రెస్ పార్టీ వైఖరా..? ఇంత అరాచకంగా, అడ్డగోలుగా మాట్లాడొచ్చా..? అధ్యక్షుడి మాటలను సమర్థిస్తూ వారి సభ్యురాలు మాట్లాడొచ్చా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల నోట్లో నుంచి ఒక్క పాజిటివ్ మాట కూడా రావడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎక్కడా కాకుండా పోతుంది. ఇకనైన వారి వైఖరి మార్చుకోవాలి అని కేటీఆర్ సూచించారు.

ఐ స్టాండ్ కరెక్టెడ్ అని అందంగా ఇంగ్లీష్‌లో చెప్తే ఎలా? : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 9: కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చురకలంటించారు. ఫార్మా సిటీలో భూముల కొనుగోలు, విక్రయాలపై తప్పుడు ఆరోపణలు చేసిన శ్రీధర్ బాబుపై కేటీఆర్ మండిపడ్డారు. ఐ స్టాండ్ కరెక్టెడ్ ఇఫ్ ఐయామ్ నాట్ రైట్ అని శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ఫార్మా సిటీలో భూములను రూ. 8 లక్షలకు కొని.. రూ. కోటి 30 లక్షలకు అమ్ముతున్నారని శ్రీధర్ బాబు అడ్డగోలుగా ఆరోపణలు చేసి ఐ స్టాండ్ కరెక్టెడ్ అని అందంగా ఇంగ్లీష్‌లో చెప్తే ఎలా? అని కేటీఆర్ అడిగారు. చేసింది తప్పుడు ఆరోపణ.. ఉపసంహరించుకునేందుకు భేషజాలు ఎందుకు..? అని ప్రశ్నించారు.

శ్రీధర్ బాబు చేసిన ఆరోపణలపై కేటీఆర్ మాట్లాడుతూ.. శ్రీధర్ బాబు మంచి విద్యాధికుడు. రాజకీయాల్లో విమర్శ కోసమే విమర్శ.. అసత్యాన్ని కూడా అందంగా, వినసొంపుగా చెప్తే అది సత్యమై పోతదన్నట్టు వారు మాట్లాడేస్తున్నారు. అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఫార్మా సిటీలో భూములను ఎకరాకు రూ. 8 లక్షల చొప్పున కొనుగోలు చేశారని, రూ. ఒక కోటి 30 లక్షలకు విక్రయించినట్లు శ్రీధర్ బాబు మాట్లాడారు. ఒక్క ఎకరం కాదు ఒక్క సెంటు కేటాయించినట్లు నిరూపించగలరా..? అని శ్రీధర్ బాబుకు కేటీఆర్ సవాల్ విసిరారు. నిరూపించకపోతే క్షమాపణ చెబుతారా? అని అడిగారు. రాజకీయ వేదికల మీద మాట్లాడిన విధంగానే అడ్డగోలుగా మాట్లాడుతున్నారు.

ఆర్టీఐ పేరిట అడ్డగోలుగా బ్లాక్ మెయిల్ దందాలు చేస్తాం. ఆర్టీఐని రూట్ టు ఇన్‌కమ్‌గా మార్చుకుంటాం అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా భూములపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడ వద్ద ఒక దస్తర్ నడుస్తుంది. ఓ ప్రత్యేక కార్యాలయంలో రిటైర్డ్ తహసిల్దార్లతో సహా కొంతమందిని కూర్చోబెట్టుకుని ప్రభుత్వాన్ని, ప్రయివేటు వ్యక్తులను బ్లాక్ మెయిల్ చేసి కోట్లాది రూపాయాలు వసూళ్లు చేసే వారికి ధరణి వల్ల ఇబ్బంది ఉంటుంది. అది శ్రీధర్ బాబుకు ఉండకూడదు. ఫార్మా సిటీలో ఇప్పటి వరకు ఎకరం కాదు.. అర ఎకరం కాదు.. గజం కూడా కేటాయించలేదు. తెలువకపోతే తెలుసుకోవాలని శ్రీధర్ బాబుకు కేటీఆర్ సూచించారు. సభను తప్పుదోవ పట్టించే విధంగా సత్య దూరమైన మాటలు మాట్లాడుతూ, ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదు. ఫార్మాసిటీలో ఒక గజం భూమి అమ్మినట్లు రుజువు చేయగలు గుతారా? అని సవాల్ విసిరారు. రాజకీయంగా లబ్ది పొందాలని ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఎస్సీ బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపిన దళితబంధు: ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 9:సమైక్య పాలనలో తెలంగాణలో ప్రణాళికాబద్ధంగా విధ్వంసం జరిగిందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. 2014కు ముందు తెలంగాణ దుర్భరమైన పరిస్థితుల్లో ఉండేదని చెప్పారు. ఎనిమిదిన్నరేండ్లలో రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అద్భుతంగా అభివృద్ధి చేశారన్నారు. సంక్షేమ రంగాల్లో దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపారని వెల్లడించారు. కరోనా సంక్షోభంలోనూ తెలంగాణ ప్రగతి రథం ఆగలేదని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనా దక్షతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. శాసనసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఎమ్మెల్యే పద్మాదేవందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతుబంధు పథకం గతంలో ఏ ప్రభుత్వం చేయని గొప్ప ఆలోచన అని చెప్పారు. అన్నదాతల పట్ల సీఎం కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు రైతుబంధు నిదర్శనమన్నారు. ఇంటింటికీ నల్లా ద్వారా మంచినీళ్లు ఇవ్వకుంటే ఓట్లే అడగనన్న దమ్మున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దళితబంధుతో ఎస్సీ బిడ్డల జీవితాల్లో వెలుగులు నిండాయని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని చెరువులు, జలాశయాలు మత్స్య సంపదతో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. సర్కారు స్కూళ్లను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. కంటివెలుగు అద్భుతమైన కార్యక్రమమని, మొదటి విడుత కంటివెలుగు మంచి ఫలితాలనిచ్చిందని తెలిపారు.

రాష్ట్రానికి మెడికల్ కాలేజీలు ఇవ్వనందుకు కేంద్రం సిగ్గుపడాలని విమర్శించారు. కేంద్రం సహకరించకున్నా సీఎం కేసీఆర్ జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతితో గ్రామీణ, పట్టణ ప్రాంతాల ముఖచిత్రాలు మారిపోయాయని చెప్పారు. పల్లెప్రగతికి అవార్డులిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి.. నిధులివ్వడానికి చేతులు మాత్రం రావని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఐటీ రంగం ద్వితీయశ్రేణి నగరాలకు కూడా విస్తరిస్తోందంటే ఆ ఘనత కేసీఆర్ సర్కారుదేనని చెప్పారు. ఆర్‌అండ్‌బీ శాఖలో హౌసింగ్ శాఖను విలీనం చేయడం హర్షనీయమన్నారు.

తెలంగాణలోని కొందరు ఐఏఎస్ అధికారుల్లో దడ!

హైదరాబాద్ ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణలోని కొందరు ఐఏఎస్ అధికారుల్లో దడ మొదలైంది. కొందరు అవినీతికి పాల్పడిన వారు తమ భవిష్యత్ ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇటీవల ఇలాంటి వారి లిస్టును తయారు చేసిన తెలంగాణ బీజేపీ వాటితో ఢిల్లీ వెళ్లినట్లు సమాచారం. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ నలుగురు ఐఏఎస్ లపై గురిపెట్టినట్లు సమాచారం. ఇందులో ఒకరు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వారు ఉండడం గమనార్హం. గత కొన్నేళ్లుగా భూ అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వానికి చెందిన కొందరు పెద్దలకు అప్పనంగా కట్టబెట్టారని అందుకే వారి విషయాన్ని కేంద్రానికి చెప్పేందుకు వారు చేసిన అక్రమాల జాబితాతో ఢిల్లీ వెళ్లినట్లు బీజేపీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే ఐఏఎస్ ల అక్రమాలు బీజేపీ నేతలకు ఎలా చేరినట్లు? వారికి ఆ వివరాలు ఎవరిచ్చారు? అనేది హాట్ టాపిక్ గా మారింది.తెలంగాణలో కొంతమంది ఉన్నతాధికారులు సీఎం కేసీఆర్ కు సన్నిహితంగా ఉంటూ ధరణిలో అక్రమాలకు పాల్పడుతున్నారని బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రజల బాగోగులు పట్టించుకోకుండా కేసీఆర్ కుటుంబ సభ్యులకు సన్నిహితంగా ఉంటూ అవినీతికి పాల్పడుతున్నారని ఆ పార్టీ చీఫ్ బండి సంజయ్ ఆరోపిస్తున్నారు.అయితే ఇటీవల కొందరు అవినీతికి పాల్పడుతున్న ఐఏఎస్ అధికారుల జాబితాను ఆ డిపార్ట్ మెంట్ లో పనిచేసేవాళ్లు బీజేపీ నాయకులు అందించారని చెబుతున్నారు. వీరి గురించి కేంద్రంలో వివరించడానికి ఢిల్లీ వెళ్లినట్లు తెలుస్తోంది.ఇటీవల తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూ సమస్యలు తీవ్రమయ్యాయి. కొందరు లక్షలు పెట్టి కొంటున్న భూమి తమ పేరు మీదకు రావడానికి నానా కష్టాలు పడుతున్నారు. ధరణి పోర్టల్ ద్వారా ఇలాంటి సమస్యలు ఉండవని కేసీఆర్ చెప్పినా.. దీనితోనే సమస్యలు మరీ ఎక్కువయ్యాయని భూస్వాములు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక జిల్లాకు సంబంధించిన భూముల చిట్టా అంతా కలెక్టర్ కనుసన్నల్లోనే ఉంటుంది. అందువల్ల కొందరు ఇలాంటి ఉన్నతధికారుల చేత అవినీతి చేయిస్తున్నారని అంటున్నారు. మరికొందరు మాత్రం రాజకీయంగా తమకు స్వప్రయోజనాలు కలిగేందుకు అక్రమాలకు పాల్పడుతున్నారన్న చర్చ సాగుతోంది.ఇలాంటి వారిని సహించలేని కొందరు వారి చిట్టాను బీజేపీ నాయకులకు ఉప్పందించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఓ నలుగురు ఐఏఎస్ ల జాబితా బండి సంజయ్ చేతిలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నలుగురు మాత్రమేనా? ఇంకా చాలా మంది ఉన్నారా? అనేది తెలియాల్సి ఉంది. ఒకవేళ బండి సంజయ్ కేంద్రలో ఈ విషయంపై సీరియస్ గా కసరత్తు చేస్తే అటువంటి అధికారులపై చర్యలు తప్పేలా లేవు. దీంతో సదరు అధికారుల్లో వణుకు మొదలైంది.

లగ్నపత్రిక రోజే దరఖాస్తు చేసుకుంటే పెళ్లిరోజు చెక్కు ఇస్తున్నాం : మంత్రి గంగుల

హైదరాబాద్, ఫిబ్రవరి 9: దేశంలో ఎక్కడాలేని విధంగా నిరుపేద ఆడబిడ్డల పెండ్లిండ్లకు తెలంగాణ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా రూ. లక్షా1116 ఆర్థిక సహాయం అందజేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. శాసనసభ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. లగ్నపత్రిక పెట్టుకున్న రోజే కల్యాణలక్ష్మి కి దరఖాస్తు చేసుకుంటే పెళ్లి రోజే కల్యాణ మండపంలో ఆర్థిక సహాయం ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

అనేక మంది పెళ్లి అయిన తరువాత దరఖాస్తులు చేసుకోవడం వల్ల వాటిని 15 రోజుల్లో పరిశీలించిన పిదప అర్హులకు అందజేసున్నామని వెల్లడించారు. ఎక్కడా కూడా ఆర్థిక సహాయం అందజేతలో జాప్యం జరగడం లేదని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల ఆదాయం. పట్టణాల్లో రూ. రెండు లక్షల ఆదాయం ఉన్న వారికి మాత్రమే కల్యాణలక్ష్మిని ఇస్తున్నామని వెల్లడించారు. కల్యాణలక్ష్మి పథకాన్ని అందరూ అభినందిస్తున్నారని పేర్కొన్నారు.

విద్యార్థినిలు కరాటే లాంటి యుద్ధ క్రీడలు రాణించాలి

- కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 9: (నేటినిజం ప్రతినిధి): ప్రస్తుత కాలంలో ఆత్మ రక్షణకు ఎంతగానో దోహదపడే కరాటే లాంటి యుద్ధ క్రీడల్లో అమ్మాయిలు రాణించాలని బోయిన్ పల్లి కేజీ బీ వి స్పెషల్ ఆఫీసర్ పద్మ అన్నారు. లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ తరగతులు రాష్ట్ర ప్రభుత్వం చే ఉచిత కరాటే శిక్షణ తరగతులు కేజీబీవీ ఇటీవల ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నేర్పిస్తున్న సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ఆత్మరక్షణ , శారీరక ధృడత్వానికి ఉపయోగపడుతుందన్నారు . విద్యార్థులు కరాటే నేర్చుకొని జిల్లా స్థాయి , రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి, కరాటే మాస్టర్‌అస్ఫియా తబస్సుమ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన భూప్రకంనలు

న్యూ డిల్లీ ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తుర్కియే.. సిరియాల్లో ఇటీవల చోటుచేసుకున్న వరుస భూకంపాలు యావత్ ప్రపంచాన్నిగ్భ్రాంతికి గురిచేసింది. భూకంపాలు అతి ఎక్కువ వచ్చే ప్రాంతాల్లో తుర్కియే.. సిరియాలు ఉన్నాయి. గతంలోనూ ఈ దేశాలు భూకంపాల కారణంగా ఎంతో నష్టాన్ని చవిచూశాయి. వరుస భూకంపాలతో ఆయా ప్రాంతాల్లో భారీ భవంతులన్నీ పేకమేడల్లా కుప్పకూలాయి. దీనికితోడు తరుచూ భూప్రకంనలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో భూకంప బాధితులకు అందించే సాయంలో పలు ఆటంకాలు జరిగాయి. మరోవైపు భూకంపం కారణంగా రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయి. విద్యుత్ వ్యవస్థ దెబ్బతింది. దీంతో శిథిలాల కింద ఇరుక్కుపోయిన బాధితులను ఆస్పత్రులకు తరలించాలన్న ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తుర్కియే.. సిరియాలో భూకంపాల కారణంగా ఇప్పటికే 15 వేలకు పైగా మృత్యువాత పడటం శోచనీయంగా మారింది. ఒక్క తుర్కియేలోనే 12వేల 391 మంది మృతిచెందగా సిరియాలో సుమారు మూడు వేల వరకు మృతి చెందినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు రెండు దేశాల్లో కలిపి 15వేల 383 మంది మృతిచెందగా వేలాది మంది క్షతగాత్రులు గ మారారు.మరోవైపు శిథిలాల తొలగింపు కొనసాగుతోంది. వీటి కింద లక్షలాది ప్రజలు చిక్కుకున్నారు. వీరిని బయటికి తీసేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నాయి. ఈక్రమంలోనే మృతుల సంఖ్య సైతం భారీగా పెరిగే అవకాశం కన్పిస్తోంది. రోజులు గడుస్తున్న కొద్ది ఈ సంఖ్య మరింత పెరిగేలా కన్పించడంతో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తుర్కియేలో సోమవారం నాటి భూకంపాల కారణంగా ఆ దేశంలోని పది ప్రావిన్స్ లు నామరూపాల్లేకుండా పోయాయి. ఒక్కో భవనం కింద సుమారు 400 నుంచి 500 వరకు చిక్కుకుపోయారు. అయితే వీరిని కాపాడేందుకు కనీసం 10 మంది సహాయ సిబ్బంది కూడా అందుబాటులో లేకపోవడం.. శిథిలాలను తొలగించే పరికరాలు.. యంత్రాలు సైతం లేకపోవడంతో తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ ఫై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈక్రమంలోనే భూకంప ప్రభావిత ప్రాంతాలను ఆయన సందర్శించారు. భూకంప బాధితుల కోసం ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలను సందర్శించి మాట్లాడారు. సహాయ చర్యల్లో లోపాలు ఉన్నాయని అంగీకరించారు. అయితే ఈ ఘోర విపత్తును ముందుగా ఊహించినా సిద్ధపడటం సాధ్యం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉందో మన కళ్లే ముందే కన్పిస్తుందని ఇలాంటి విపత్తుకు ముందుగా సిద్ధపడటం ఎవరికీ సాధ్యం కాదని తెలిపారు.కాగా తుర్కియే ప్రభుత్వంపై విమర్శలు వస్తున్న నేపథ్యంలోనే ఆ దేశ రాజధాని అంకారా సహా పలు నగరాల్లో ట్విటర్ పై ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. తుర్కిష్ మొబైల్ నెట్ వర్క్ లో ట్విట్టర్ పని చేయడం లేదని నెట్ బాక్స్ అనే వెబ్ మానిటరింగ్ సంస్థ వెల్ల

అభద్రత వలయంలో వయోవృద్ధ భారతం..!

యువ శక్తి మానవ వనరులు అధికంగా ఉన్న యువ భారతంలో నేడు సంతానోత్పత్తి రేటు తగ్గుతోంది. దేశ జనాభా స్థిరీకరణ దశకు చేరుతోంది. న్యూక్లియర్ ఫ్యామిలీలు పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్న వేళ జనన, మరణాల రేట్ల మధ్య అసమానతలు తగ్గుతున్నాయి. జననాల సంఖ్య తగ్గితే రేపటి యువ జనాభా పడిపోతూ, వయోవృద్ధుల జనాభా పెరుగుతుంది. సమాజంలో 60 ఏండ్ల వయసు దాటిన జనాభాను సీనియర్ సిటిజన్లు లేదా వయోవృద్ధులుగా పిలుస్తాం. 2021 గణాంకాల ప్రకారం ఇండియాలో 138 మిలియన్ల వయోజనులు ఉన్నారని, ఇందులో 67 మిలియన్ల పురుషులు, 71 మిలియన్ల మహిళలు (1,000 పురుషులు : 1,065 మహిళలు) ఉన్నారు. గత దశాబ్దకాలంలో వయోవృద్ధుల జనాభా 34 మిలియన్లు చేరగా, 2030 నాటికి 56 మిలియన్ల జనాభా పెరగవచ్చని తెలుస్తున్నది. 2011 – 2021 మధ్య వయోవృద్ధుల జనాభా 32.7 శాతం పెరుగగా (26.5 శాతం పురుషులు, 39.1 శాతం మహిళల జనాభా), సాధారణ జనాభా 12.4 శాతం మాత్రమే పెరగడం విశేషంగా గుర్తించాలి. 1961లో 60 ఏండ్లు దాటిన జనాభా 5.6 శాతం ఉండగా, 2021లో 13.1 శాతానికి చేరడం గమనించారు. కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 16.5 శాతం వయోజనులు ఉండగా, అతి తక్కువగా బీహారులో 7.7 శాతం ఉన్నట్లు 2021 గణాంకాలు తెలుపుతున్నాయి.

వయోవృద్ధుల జనాభా పెరగడానికి కారణాలు:

వయోవృద్ధుల జనాభా పెరగడానికి కారణాలుగా ఆర్థిక వెసులుబాటు, వైద్యఆరోగ్య వసతుల కల్పన, రవాణా వ్యవస్థలు సులభంగా అందుబాటులోకి రావడం లాంటి అంశాలు పేర్కొనబడినవి. ప్రస్తుతం దేశంలో 60 శాతం మరణాలు మధుమేహం, గుండెపోటు, హృద్రోగాలు, క్యాన్సర్ లాంటి నాన్–కమ్యూనికబుల్ (అంటువ్యాధులు కానివి) వ్యాధుల వల్ల జరుగుతున్నాయి. భారతంలో 45 ఏండ్లు దాటిన జనాభాలో 6 శాతం ఆహార సంక్షోభంలో కూరుకుపోయి ఉన్నారని తేలింది. పోషకాహార అభద్రత, వైద్య ఖర్చులు పెరగడం, ఆరోగ్య భీమా అవగాహన లోపించడం, రవాణా పరిమితులు, కుటుంబ సభ్యుల నిర్లక్ష్య ధోరణి, ఆర్థిక బలహీనత లాంటి కారణాలతో వృద్ధుల బతుకులు గాల్లో దీపాలవుతున్నాయి. ఈ నేపథ్యంలో వయోవృద్ధుల జనాభాను కాపాడుకోవడానికి పక్కా ప్రణాళికల అవసరం పెరుగుతున్నది. జీవన ప్రమాణాలు, సగటు జీవితకాలం పెరుగుతున్న వేళ రిటైర్‌మెంట్ వయస్సు పెరగడంతో యువతతో పాటు వృద్ధులు కూడా పరిమితంగా అందుబాటులో ఉన్న ఉద్యోగ ఉపాధులకు పోటీ పడడం చూస్తున్నాం. పురుషులతో పోల్చితే మహిళల సగటు జీవితకాలం అధికంగా ఉంటున్నది. ఐరాస అంచనాల ప్రకారం 2050 నాటికి భారతదేశంలో మహిళా జనాభా 56 శాతం ఉండవచ్చని తెలుస్తున్నది. వృద్ధ మహిళలు భర్తల్ని కోల్పోయి తీవ్ర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, అసమానతలతో సతమతం అవుతుంటారని వివరిస్తున్నారు.

వయోవృద్ధులకు భద్రతకు పెద్దపీట:

కొత్త మిలినియమ్ ప్రారంభ సంవత్సరాల్లో భారత్ పలు రంగాల్లో ముందడుగు వేస్తూనే ఉన్నది. గత రెండు దశాబ్దాల్లో భారతంలో 15–34 ఏండ్ల యువత నిరుద్యోగ సమస్య 17.7 శాతం నుంచి 22.8 శాతానికి పెరగడంతో పాటు మరో వైపు స్థూలకాయం పెరగడం సమాంతరంగా జరుగుతున్నాయని విశ్లేషించారు. యువశక్తి సద్వినియోగానికి అవసర విద్య, నైపుణ్యాల పెంపుపై ప్రభుత్వాలు పథక రచన చేయాలి. నేటి యువత ఆర్థికంగా, ఆరోగ్యకరంగా వెనుకబడే ఉన్నారు. ఇలాంటి నిస్సహాయ యువతరాన్ని సన్మార్గంలో పెడుతూ రేపటి ఆశాకిరణాలుగా నిలబెడుతూనే, వయోవృద్ధుల ఆరోగ్య భద్రతలకు పెద్దపీట వేయాలి. వయోవృద్ధుల హితం కోరుకునే రవాణా వ్యవస్థలు, వైద్య వసతులు, పోషకాహార భద్రత, మానవీయ కోణం కలిగిన సమాజ నిర్మాణం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, బాధ్యతగల పౌర సమాజం మీద ఉన్నది. వయోవృద్ధుల అనుభవాలను సమాజాభివృద్ధికి వినియోగించుకోవాలి. రాబోయే భవిష్యత్తులో వయోజనుల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలను దృష్టిలో ఉంచుకొని మార్గనిర్దేశనం చేయాల్సి ఉంటుంది.

నేటితరం అనుభవిస్తున్న ఆధునికజీవనశైలికా పునాదులు వేసిన నిన్నటి యువత, నేటి వయోజనుల సంపూర్ణ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రభుత్వాలు, పౌరసమాజం సమిష్టి కృషి చేయాలి. నేటి యువతే రేపటి వయోజనులని/ వృద్ధులని మరువరాదు. పెద్దల దీవెనలతో యువత ముందడుగు వేస్తేనే నేటి యువతరం సుస్థిరాభివృద్ధి దిశలో నడుస్తుందనటంలో అతిశయోక్తి లేదు.

నేటి బాలలే రేపటి యువకులు.

నేటి యువతీయువకులే రేపటి వయోజనులు.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

చెట్టు తొలగింపును అడ్డుకున్న స్థానికులు

-ఎన్విరాన్మెంట్....కౌన్సిల్ తో కలిసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు

హైదరాబాద్ ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); దిల్ సుఖ్ నగర్ శాంతినగర్ లో ఓ చెట్టు కొట్టే ప్రయత్నాన్ని స్థానికులు అడ్డుకున్నారు. విషయాన్ని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ గౌరవాధ్యక్షులు ఉప్పల వెంకటేష్ గుప్త, అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య తదితరుల దృష్టికి రావడంతో బుధవారం ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో కాలనీ వాసులతో కలిసి ఒక ఫిర్యాదు అందజేశారు. జోనల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో అర్బన్ ఫారెస్టు మేనేజర్ సత్యనారాయణను కలిసి సమస్య వివరించారు. స్థానిక వ్యాపారులు స్వార్థంతో చెట్టు తొలగించే ప్రయత్నం సరికాదన్నారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న మేడి చెట్టును వ్యాపారుల అవసరం కోసం ట్రాన్స్ లొకేషన్ చేయడం ఏంటని వెంకటేష్ గుప్త ఫారెస్టు మేనేజర్ సత్యనారాయణను నిలదీశారు. దీంతో అయన స్థానికుల ఆకాంక్ష మేరకు చెట్టు తొలగింపు ప్రయత్నాన్ని విరమించుకుంటామని, ఆమేరకు జోనల్ కమిషర్ ను కలవాల్సిందిగా సూచించారు. మేము పచ్చదనం పెంచడానికే ఉన్నామని, తుంచడానికి కాదని ఆయన పేర్కొన్నారు. కాగానే స్థానిక సంజయ్ స్టీల్ బజారు వ్యాపారులు అధికారుల నుంచి ట్రాన్స్ లొకేషన్ కోసం అనుమతి తెచ్చామని చెపుతున్నా బిల్డింగ్ యజమాని చెట్టు తొలగింపును వ్యతిరేకించడం గమనార్హం. అనంతరం వారు స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేష్ రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ కాలనీ అధ్యక్షులు రాజయ్య, స్థానికులు, పర్యావరణ ప్రేమికులు చిన్నారావు, శ్రీకాంత్, తిరుపతి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.9

రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంపు :ఆర్బిఐ గవర్నర్

ముంబై ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రిజర్వ్ బ్యాంక్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ ఇవాళ మీడియాతో మాట్లాడారు. రెపో రేటను 25 బేసిస్ పాయింట్లు పెంచినట్లు ఆయన తెలిపారు. రెపో రేటు పెంపుతో మళ్లీ పెరగనున్న వడ్డీ రేట్లు పెరగనున్నాయి. దీంతో లోన్ ఈఎంఐలు పెరిగే అవకాశాలు ఉన్నట్లు కూడా అంచనా వేస్తున్నారు. ఆర్బిఐ రెపో రేటును పెంచడం ఇది వరుసగా ఆరోసారి. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు శక్తికాంత్ దాస్ చెప్పారు. దీంతో రెపో రేటు 6.5 శాతానికి చేరుకున్నది.కొన్ని నెలల క్రితం ఉన్న ప్రపంచ ఆర్థిక స్థితి ఇప్పుడు లేదని, చాలా వరకు పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ప్రగతి కనిపిస్తోందని, కానీ ద్రవ్యోల్బణం స్వల్ప స్థాయిలో ఉన్నట్లు దాస్ వెల్లడించారు. 2023–24లో నాలుగవ క్వార్టర్‌లో ద్రవ్యోల్బణం నగటున 5.6 శాతం ఉండే అవకాశాలు ఉన్నట్లు దాస్ చెప్పారు. ఈ ఏడాది వాస్తవ జీడీపీ 6.4 శాతంగా ఉంటుదని ఆయన అన్నారు.

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సకల జనుల సంక్షేమం

– ఇందులో సమీకృత సమ్మిళిత సమగ్ర సుస్థిర అభివృద్ధి ఉంది

–రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సకల జనుల సంక్షేమం, సమీకృత సమ్మిళిత సమగ్ర సుస్థిర అభివృద్ధి ఉందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా.. ప్రతిపక్ష సభ్యుల తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేస్తుంది. కంటివెలుగు, రైతుబంధు, రైతుబీమా అమలు చేస్తుంది. ప్రతిపక్షాలు ప్రభుత్వం మంచిపని చేసిందని ఒక్క మాటచెప్పలేదు. వారి మాటలు ఎలా ఉన్నాయంటే.. 'నిండుపున్నమిలో చందమామ వెలుగులు చూడాల్సింది పోయి.. ఆ చందమామ మీద ఉన్న మచ్చలు వెతికే ప్రయత్నం చేసినట్టుంది'. వెనుకటికి ఏం వంక అంటే.. ఏలువంక అన్న చందంగా బీజేపీ, కాంగ్రెస్ తీరుంది. బడ్జెట్‌లో సింహభాగం నిధులు పేదలు, బడుబలహీన వర్గాల కోసం నిధులు కేటాయించాం. ప్రతిపక్షాల మాటలు బడుగు, బలహీన వర్గాలు, గిరిజనులు, అగ్రవర్ణాల పేదలకు ఏమి చేయొద్దని కాంగ్రెస్, బీజేపీ సభ్యుల మాటల్లో తెలుస్తుంది' అన్నారు.

ముసలవ్వలకు రక్షణ.. పసిపిల్లలకు పోషణ

'నీఎం కేసీఆర్ నాయకత్వం సూచనల మేరకు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ముసలవ్వలకు రక్షణ ఉంది. పసిపిల్లలకు పోషణ, బడి పిల్లలకు శిక్షణ, ఉన్నత విద్యకు ఉపకారం, యువత ఉద్యోగ కల్పన, ఆరిపోని కరెంటు వెలుగులు ఉన్నాయి. నదీ జలాలను ఎత్తిపోసే విజయాలున్నాయి. మత్తడి దుంకుతున్న చెరువుల తళతళలు, చెరువులో చేపపిల్లల మిలమిలలు, జలరాశుల గలగలలు, ధాన్యరాశుల కళకళలున్నాయి. రైతుల ముఖంపై విరబూస్తున్న చిరునవ్వులు, గొర్రెల మందల అరువుల, గొల్లకురుమల కండ్లలో మెరుపులు, నేతన్నకు భరోసా ఉన్నది, గీతన్నకు కులాసా ఉన్నది. దళితబంధు ఇచ్చే దిలాసా, ఆకుపచ్చని అడవులు, మళ్లీ ఊపిరిపోసుకున్న పక్షి జాతులున్నాయ్, కాలుష్యంపై కదనం ఉంది.. పర్యావరణ సమతుల్యం ఉన్నది.. పేదిండి ఆడపిల్లల పెళ్లిపందిళ్లున్నాయి.. వారి తల్లిదండ్రుల కండ్లల్లో ఆనంద భాష్పాలున్నాయి. కంటి వెలుగు కాంతి ఉంది.. ప్రతి హృదయం ఉంది. కొత్త హాస్పిటల్స్ ఉన్నాయి.. జిల్లాకో మెడికల్ కాలేజీలు ఉంది. పెరిగిన బెడ్లు ఉన్నయ్.. చికిత్స మార్గం ఉంది.. ఆరోగ్య భాగ్యం.. సబ్బండ వర్ణాల సంక్షేమం ఉంది. సకలజనుల సౌభాగ్యం, సమీకృత సమ్మిళిత సమగ్ర సుస్థిర అభివృద్ధి ఉంది. ఇవి ప్రతిపక్షాలకు కనపడకపోతే మేం ఏం చేయాలి' అన్నారు.

గతంలో సమావేశాలంటే ఖాళీ బిందెల ప్రదర్శనే..

'గతంలో రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్నాయంటే ట్యాంక్ బండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం నుంచే.. తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచో ఖాళీ బిందెల ప్రదర్శనలతో అసెంబ్లీకి వచ్చేవాళ్లం. అసెంబ్లీలో మొదటిరోజు రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి మీద విపక్షాలన్నీ వాయిదా తీర్మానం ఇచ్చేవి. మొదటి వాయిదా తీర్మానం కరెంటు కోతలు, తాగునీటి బాధలపై ఉండేవి. బడ్జెట్ సమావేశాల్లో మంచినీటి కొరత గురించి మాట్లాడకుండా సభ జరిగిన సమావేశమే లేదు. మిషన్ భగీరథ వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ రోజైనా భట్టి విక్రమార్క గానీ, ఇతర విపక్ష సభ్యులు రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తీర్మానాలు ఇచ్చారా? వాగ్యుద్ధాలు ఉన్నాయా? ఖాళీ కుండల ప్రదర్శన ఉందా? ఇవన్నీ లేవంటే ప్రతిపక్షాలు కూడా రాష్ట్రంలో మంచినీటి సమస్య లేదని ఒప్పుకున్నట్టే కదా? ఇంత మంచి పని జరిగితే ఒక్కనాడైన మంచి అని చెబుతున్నారా? అంటూ ధ్వజమెత్తారు.

మాకు సుద్దులు, బుద్ధులు చెబుతున్నరు..

'గతంలో ఎమ్మెల్యేలుగా శాసనసభ నియోజకవర్గంలో పర్యటించాలంటే కాంగ్రెస్ మంత్రులు, పార్టీ నేతలు గ్రామాలకు రావాలంటే అయితే ముందే పోలీస్ బండన్నా రావాలే.. లేదంటే బోరుబండి వచ్చినంక ఎమ్మెల్యేనో.. మంత్రి వస్తుండే. పోలీసు బండి ఖాళీ బిందెలన్నీ పక్కకు జరిపితే మెల్లగా మంత్రిగారు వస్తుండే. లేదంటే బోరుబండి వచ్చి ఒకటో రెండు బోర్లు వేస్తే పెద్దగాల ఎమ్మెల్యేనో, మంత్రి వస్తుండే. ఇవాళ ఖాళీ బిందెల ప్రదర్శన ఉందా? ఆ రోజుల్లో బిందెడు నీళ్ల కోసం మైళ్లదూరం నడిపోయిన యాతన ఉండేది. అక్కాచెల్లెళ్లు బోరింగ్‌లు కొట్టీకొట్టి భుజాలు నొప్పి పెట్టిన రోజులుండేవి. నారాయణఖేడ్‌లో 'హదునూరకు ఎద్దునివ్వదు.. బోరంచకు పిల్లనివ్వద్దు' సామెత ఉండేది. హద్దునూరకు ఎద్దునిస్తే నీళ్ల దొరక్క ఆగమైతదని.. ఎద్దనీవ్వద్దని అందురు. బోరంచలో నీళ్లు కావాలంటే నాలుగు కిలోమీటర్ల దూరంలో పోయి బిందెల్లో మోసుకువచ్చే పరిస్థితి ఉండేది. గతంలో నులకమంచంలో పసిపిల్లలను నిలబెట్టి స్నానం చేయించి.. మంచం కింద తాంబాలం పెట్టి తిరిగి వాడుకునే దుస్థితి నాడు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ పాలనలో ఉండేది

విశాఖ రాజధాని... కేంద్రం ఎస్ అంటోందా....?

అమరావతి ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీకి రాజధాని ఏది అన్నది ఒక మిలియన్ డాలర్ ప్రశ్నగా ఉంది. ఏపీ రాజధానిని ఆఖరుకు గూగులమ్మ కూడా చూపించలేని అతి పెద్ద కన్ఫ్యూజన్ ఉందని సెటరిలు కూడా పడుతున్నాయి. అలాంటి ఏపీకి విశాఖ పాలనా రాజధాని అవుతుంది అని జగన్ సర్కార్ చెబుతోంది. దానికి సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సుప్రీం కోర్టులో అమరావతి రాజధాని కేసు నడుస్తోంది. అక్కడ తీర్పు తమకు అనుకూలంగా వస్తే మొత్తం సెటప్ తో విశాఖకు తరలిపోవడం వైసీపీ ప్లాన్ ఏ గా ఉంటే. ఒకవేళ ఏ కారణంగా అయినా మూడు రాజధానుల విషయంలో వ్యతిరేక తీర్పు వస్తే కనుక జగన్ క్యాంప్ ఆఫీస్ తో అక్కడ నుంచి పాలిస్తారు అని అంటున్నారు.ఇక విశాఖ రాజధాని విషయంలో కేంద్రం ఆలోచనలు ఏంటి అన్నది ఇక్కడ చర్చకు వస్తున్న విషయం. తాజాగా పెద్దల సభలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ రాజధాని ఎక్కడ ఉండాలి అన్నది నిర్ణయించుకునే అధికారం రాష్ట్రాలకే ఉందని చెప్పారు. అది తమ హక్కు అంటున్నారు. ఆ విధంగా కేంద్రం కూడా వ్యవహరించాలి అన్నది ఆయన వాదనగా కనిపిస్తోంది. ఇక కేంద్రం మనసులో ఏముందో పక్కన పెడితే జీ 20 సదస్సును రెండు రోజుల పాటు మార్చి నెలాఖరులో విశాఖలో నిర్వహిస్తున్నారు.దేశమంతా వివిధ రాష్ట్రాలో జీ 20 సన్నాహక సదస్సులు జరుగుతున్నాయి. అయితే అవి ఆయా రాజధానులలో మాత్రమే నిర్వహిస్తున్నారు. ఏపీ సర్కార్ ఇక్కడే తెలివిగా వ్యవహరించి విశాఖలో సదస్సు పెట్టించింది. నిజానికి విజయవాడలోనూ ఈ సదస్సులు నిర్వహించవచ్చు. అయితే వైసీపీకి విశాఖ రాజధాని అన్నది కచ్చితమైన అభిప్రాయంగా ఉంది. దానికి కేంద్రం కూడా ఓకే అన్నట్లుగా విశాఖ ఎంపికను సమర్థించినట్లుగానే కనిపిస్తోంది అంటున్నారు.ఇక మరో విషయం తీసుకుంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంటే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సడెన్ గా హైదరాబాద్ నుంచి విశాఖకు షిఫ్ట్ కావాలని డిసైడ్ అయింది. ఇప్పటికి తొమ్మిదేళ్ళుగా ఏపీ తెలంగాణా విడిపోయినా హైదరాబాద్ నుంచే తన కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆర్బీఐ విశాఖ దారి పట్టడం కూడా ఆసక్తికరమే. అప్పట్లో ఆర్బిఐ ప్రాంతీయ ఆఫీసు ఏపీలో ఎక్కడ పెడతారు అన్న ప్రశ్న వస్తే ఏపీ రాజధాని విషయం తేలిన తరువాత అని సమాధానం వచ్చేది. ఇపుడు ఆర్బీఐ విశాఖను ఎంచుకుంటోంది అంటే ఆ సిటీని రాజధానిగా గుర్తించినట్లేనా అన్నది మరో చర్చగా ఉందిపుడు.నిజానికి దేశంలో ప్రతీ చోటా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలు అన్నీ కూడా ఆయా రాజధాని నగరాల్లోనే ఉన్నాయి. ఏపీలో మాత్రం విశాఖలోనే పెడుతున్నారు అంటే రాజధాని విశాఖ అని భావిస్తున్నారా లేక మెగా సిటీ అని వస్తున్నారా అన్నది ఆలోచించాల్సిందే. ఏది ఏమైనా ఆర్బీఐ ఆఫీస్ విశాఖకు షిఫ్ట్ కావడం వైసీపీ రాజధాని వాదనకు బలం చేకూరేలాగానే ఉంది అని అంటున్నారు. ఇక్కడ కూడా కేంద్రం విశాఖ సెలెక్షన్ ద్వారా విశాఖను ప్రమోట్ చేసిందా అన్నది కూడా చూడాలంటున్నారు.ఇప్పటిదాకా బీజేపీ నేతలు అంతా అమరావతే మన రాజధాని అంటూ వచ్చారు. కానీ బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అయితే రీసెంట్ గా విశాఖలో మీడియాతో మాట్లాడుతూ రాజధాని అన్న దానికి కొత్త డెఫినిషన్ చెప్పారు. సీఎం క్యాంప్ ఆఫీస్ ఉన్న చోట రాజధాని అనరని సచివాలయం ఎక్కడ ఉంటే అదే రాజధాని అని ఆయన అంటున్నారు. అలా కనుక చూస్తే అమరావతిలోనే సచివాలయం ఉంటుంది కాబట్టి అదే రాజధాని అని ఆయన అంటున్నా ముఖ్యమంత్రి ఎక్కడ నుంచైనా పాలించవచ్చు అని చెప్పడం ద్వారా జగన్ విశాఖ మకాం ని ఇండైరెక్ట్ గా సమర్థించినట్లుగానే ఉంది అని అంటున్నారు. ఇక ముఖ్యమంత్రే విశాఖకు వెళ్తే ఆయన వెంటనే మంత్రులు అధికారులూ ఉంటారు అలాంటపుడు సచివాలయం అన్నది పేరుకు అమరావతిలో ఉన్నా ఉపయోగం ఏంటి అన్నది మాత్రం బీజేపీ ఎంపీగారు చెప్పలేకపోతున్నారు అని అంటున్నారు. ఇక రాజధానుల ఎంపిక అన్నది రాష్ట్రాలకు సంబంధించిన మ్యాటర్ అని హై కోర్టులో విచారణ సందర్భంగా కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది అని నాడు ప్రచారం జరిగింది. మరిపుడు సుప్రీం కోర్టులో కేంద్రం తన అఫిడవిట్ లో ఏమి చెబుతుంది అన్నదే కీలకమైన ప్రశ్న.కేంద్రం కనుక రాజధానుల ఎంపిక రాష్ట్ర పరిధిలోనిది మాకు సంబంధం లేదు అన్నది కనుక చెబితే మాత్రం వైసీపీకి విశాఖకూ అనుకూలంగానే ఉంది అనుకోవాలి. లేకపోతే మాత్రం జగన్ కలలకు కళ్లెం వేసిందని భావించాలి. అయితే ఇక్కడ ఒక్క విషయం మాత్రం స్పష్టం జగన్ విశాఖకు తరలి వచ్చి తన ఆఫీసు ని ప్రారంభించడానికి మాత్రం ఎలాంటి అభ్యంతరాలు అయితే లేవు. సో విశాఖకు సీఎం మకాం కి మాత్రం కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందనే అంటున్నారు.

సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసు లో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది. సీజేఐ ధర్మాసనం ముందు ప్రభుత్వం తరఫు న్యాయవాది సిద్ధార్థ లుత్రా మెన్షన్ చేశారు. అయితే స్టేటస్ కో ఇవ్వడానికి ధర్మాసనం నిరాకరించింది. కేసులో మెరిట్స్ ఉంటే హై కోర్టు తీర్పును రివర్స్ చేస్తామని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. దీనిపై ఈ నెల 17న విచారణ జరిపేందుకు న్యాయస్థానం అంగీకరించింది.ఎమ్మెల్యేల కొనుగోలు కేసును తెలంగాణ హైకోర్టు సీబీఐకు అప్పగించింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. ఈ నెల 13న విచారించాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది సిద్ధార్థ లుత్రా ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. త్వరిత గతిన విచారించడానికి నిరాకరిస్తూ.. 17వ తేదీన విచారిస్తామని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. పదే పదే విజ్ఞప్తి చేసినా నిరాకరించింది. సీబీఐ చేతికి సాక్షులు వెళ్తే చేసేది ఏమీ లేదని సిద్ధార్థ లూత్రా వాదనలు వినిపించారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. మెరిట్స్ ఉంటే హై కోర్టు తీర్పును రివర్స్ చేస్తామని పేర్కొంది.

కె.వి రమణచారి జన్మదిన పుష్కరించుకొని 71 మంది కార్మికులకు కిట్లను పంపిణీ

హైదరాబాద్ ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.వి రమణ చారి 71 వ జన్మదిన పుష్కరించుకొని స్పందన ఈవెంట్స్, మెగాపక్క హైదరాబాద్ ,102 గోత్రాల కోమట్ల సంయుక్త ఆధ్వర్యంలో, వివిధ రంగాల్లో పనిచేసే 71 మంది కార్మికులకు కేవీ రమనాచారి (కె.వి.ఆర్) నిత్యవసర కిట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో విడియాల సంజయ్ కుమార్, స్పందన, ప్రతాప్, ప్రవీణ్, పోలీస్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ పోలేటి దామోదర్ గుప్తా, టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

అమరావతే ఏపి రాజధాని...

-పార్లమెంట్ సాక్షిగా కేంద్రం సంచలన ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీ రాజధాని పై పార్లమెంట్ సాక్షిగా కేంద్రం సంచలన ప్రకటన చేసింది. ఏపీ రాజధాని అమరావతే అంటూ కేంద్ర ప్రభుత్వం కుండబద్దలు కొట్టింది. విజభన చట్టం ప్రకారమే అమరావతి ఏర్పాటైందని స్పష్టం చేసింది. ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 5, 6 లతో రాజధాని అమరావతిని కేంద్రం ముడిపెట్టింది. విభజన చట్టంలోని నిబంధనల ప్రకారమే అమరావతి ఏర్పాటు అయ్యిందని తేల్చిచెప్పింది. దీంతో రాజధానిని ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ ఏపీకి లేదని కేంద్ర చెప్పకనే చెప్పినట్టైంది.మూడు రాజధానులపై జగన్ ప్రభుత్వం కేంద్రాన్ని సంప్రదించలేదని... జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల కోసం చేసిన చట్టాలతో సంబంధం లేదని స్పష్టం చేసింది. జగన్ మూడు రాజధానుల చట్టాలతో తమకేమీ సంబంధం లేదని కేంద్రం సంకేతం ఇచ్చింది. అమరావతే రాజధాని అని 2015లో నిర్ణయించారని కేంద్రం స్పష్టం చేసింది. ఏపీ రాజధాని అంశంపై బుధవారం రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ మేరకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు.అమరావతిని రాజధానిగా ఏపీ ప్రభుత్వం 2015లోనే నోటిఫై చేసిందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే రాజధానిని నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందని కేంద్రం ముక్త కంఠంతో చెప్పిందా? అని ఎంపీ విజయసాయి రెడ్డి ప్రశ్నకు సమాధానం ఇచ్చేందుకు కేంద్రం నిరాకరించింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశం ప్రస్తుతం న్యాయస్థానాల పరిధిలో ఉందని కేంద్రం పేర్కొంది. దీనిపై మాట్లాడటం కోర్టు ధిక్కారణ కిందకు వస్తుందని తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సెక్షన్ 5, 6 ప్రకారం కేంద్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని నూతన రాజధాని నిర్మాణం అధ్యయనానికి ఏర్పాటు చేసిందని వెల్లడించింది. అధ్యయన నివేదికను తదుపరి చర్యలు నిమిత్తం ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వానికి పంపించడం జరిగిందని... ఆ తరువాత ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం 2015లో అమరావతిని రాజధానిగా నోటిఫై చేసిందని పేర్కొంది. ఆ తర్వాత 2020లో మూడు రాజధానుల బిల్లు ను తీసుకువచ్చారని తెలిపింది. మూడు రాజధానుల బిల్లు తీసుకువచ్చే ముందు ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని సంప్రదించలేదని చెప్పింది. రాజధాని అంశంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టు లో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసిందని... ప్రస్తుతం అమరావతి అంశం కోర్టు పరిధిలో ఉందని కేంద్రం వెల్లడించింది.

కాగా... అమరావతిపై కేంద్ర ప్రకటన గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించినట్టైంది. విభజన చట్టం ప్రకారమే అమరావతి ఏర్పడిందని... దాన్ని మార్చాలంటే మళ్లీ కేంద్రం జోక్యం చేసుకోవాల్సి ఉంటుందని, విభజన చట్టంలో మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని హైకోర్టు చెప్పిన విషయం తెలిసిందే. దాని ప్రకారమే ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాధానంతో స్పష్టమైంది. దీంతో అమరావతి ని రాజధానిగా మార్చాలంటే కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంప్రదించాల్సి ఉంటుంది. అలాగే పార్లమెంట్‌లో బిల్లులో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది అన్నది కేంద్ర ప్రభుత్వం ఉద్దేశంగా తెలుస్తోంది. అయితే అమరావతిపై కేంద్ర వైఖరిని స్పష్టం చేయాలనే ఉద్దేశంతోనే రాజ్యసభలో ఎంపీ విజయసాయిరెడ్డి అడగని విషయాలను కూడా ఈ సందర్భంగా కేంద్రం చెప్పినట్లు తెలుస్తోంది. హైకోర్టు ఇచ్చిన తీర్పును పరిగణలోకి తీసుకుని, మొత్తం నమీక్షలు జరిపిన తర్వాత అమరావతి విషయంలో మార్పులు చేర్పులు చేయాలంటే కేంద్ర ప్రభుత్వ జోక్యం తప్పనిసరి అని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం

అసెంబ్లీ లో ప్రజా సమస్యలను చర్చకు రావడం లేదు

-మాజీ మంత్రి ఈటల రాజేందర్

హైదరాబాద్ ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: అసెంబ్లీ లో ప్రజా సమస్యలను చర్చకు రావడం లేదని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. 20 ఏళ్లలో ఏనాడూ ఇలాంటి పరిస్థితి చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడుగడుగున ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల నేతలు అంటే చిన్నచూపన్నారు. సమస్యను తెలిపేలోగానే మైక్ కట్ చేస్తున్నారని ఈటల పేర్కొన్నారు.కాగా అసెంబ్లీ లో బీజేపీ కి గది కేటాయించకపోవడంపై ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని సభలో లేవనెత్తుతూ... అసెంబ్లీలో టిఫిన్ చేయడానికి కూడా తమకు రూం లేదని అన్నారు. రూం కూడా కేటాయించకపోవడం ఎమ్మెల్యేలను అవమానించడమే అని తెలిపారు. తాము కార్లలో కూర్చుంటున్నామని అన్నారు. "అసెంబ్లీలో బీజేపీ సభ్యులకు ఆఫీస్ కేటాయించాలి. ముగ్గురు ఎమ్మెల్యేలం ఉన్నాము కానీ మాకు ఆఫీస్ ఇవ్వడం లేదు. కనీసం యూరి నల్స్ కు వెళ్లేందుకు కూడా మాకు వెసులుబాటు లేదు. ఇంత అవమాన మా?. ఈ విషయంపై స్పీకర్‌ను అర డజను సార్లు కలిశాం. ఏదైనా సమస్యపై కూర్చుని మాట్లాడేందుకు ఒక రూం ఇయ్యరా. బీజేపీ సభ్యులను బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) మీటింగ్‌కు కూడా పిలుస్తలేరు. గతంలో సీపీఐ, సీపీఎం, ఒక్కొక్క సభ్యులు ఉన్నప్పటికీ బీఏసీకి పిలిచారు. ఇది అన్యాయం కాదా?" అంటూ ప్రశ్నించారు.

కస్టడీలో ఉన్న మహిళలకు కన్యత్వ పరీక్షలు రాజ్యాంగ విరుద్ధం: ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కస్టడీలో ఉన్న మహిళలకు కన్యత్వ పరీక్షలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. జ్యూడిషియల్ కస్టడీలో అయినా, పోలీస్ కస్టడీలో అయినా ఇలాంటి ఘటనలు అమానవీయమని, మహిళల గౌరవానికి భంగకరమని వ్యాఖ్యానించింది. కన్యత్వ పరీక్షలు నిర్వహించడానికి చట్టపరంగా ఎలాంటి అనుమతులు లేవని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ స్వర్ణకాంత శర్మ మంగళవారం తీర్పు వెలువరించారు.1992 మార్చి 27న సిస్టర్ అభయ అనే మహిళ మరణించింది. బావిలో ఆమె మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో 2020లో సిస్టర్ సెఫీని కేసులో దోషిగా నిర్ధారించింది. కోర్టులో నేరాన్ని రుజువు చేయడం కోసం 2008 నవంబర్ 25న సెఫీకి కన్యత్వ పరీక్షలు చేయించింది.అయితే, సీబీఐ తనకు కన్యత్వ పరీక్షలు చేయించడాన్ని సవాల్ చూస్తే ఇటీవల సిస్టర్ సెఫీ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్ విచారణ జరిపిన న్యాయస్థానం తాజా తీర్పును వెల్లడించింది.

పీఎంఎల్ఏ కింద రూ.859.15 కోట్లు, ఫెమా చట్టం కింద రూ.189.28 కోట్లు స్వాధీనం చేసుకున్న ఈడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:ఆర్బీఐ నియంత్రణ కింద ఉన్న సంస్థలు (ఆర్ ఈ) ఉపయోగిస్తున్న డిజిటల్ లెండింగ్ యాప్ల (డిఎల్ఎ) జాబితాను ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు (ఎంఇఐటివై) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అందించింది. ఆర్బీఐ నుంచి అందిన జాబితాను సంబంధిత మధ్యవర్తి (యాప్ స్టోర్స్) సంస్థలకు పంపిన ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జాబితాలో ఉన్న యాప్ల మాత్రమే తమ యాప్ స్టోర్ లో హోస్ట్ చేసేలా చూడాలని సూచించింది. ఈ సమాచారాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ భగవత్ కిషన్రావ్ కరాడ్ రాజ్యసభలో ఈ రోజు ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలిపారు.

చట్టవిరుద్ధంగా పని చేస్తున్న అక్రమ రుణ యాప్ ల ద్వారా జరుగుతున్న నగదు సరఫరాను అరికట్టేందుకు అమలు చేస్తున్న చర్యలను మంత్రి వివరించారు. పిఎంఎల్ చట్టం, 2002 నిబంధనల ప్రకారం నగదు అక్రమ రవాణాను అరికట్టేందుకు డైరెక్టరేట్ ఆఫ్ ఎన్ ఫోర్స్ మెంట్ (ఇడి) కు అధికారాలు అప్పగించినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల ద్వారా ఆర్జించిన ఆదాయాన్ని చట్ట వ్యతిరేకంగా నిర్వహిస్తున్న రుణ యాప్ ల ద్వారా మళ్లిస్తున్న వ్యక్తులు సంస్థలను గుర్తించడానికి ఈడీ దర్యాప్తు ప్రారంభించిందని మంత్రి తెలిపారు.

ఇటువంటి కేసుల్లో లో ఇప్పటి వరకు .2,116 కోట్ల (సుమారు) రూపాయల వరకు నగదు అక్రమంగా రవాణా అయ్యిందని ఈడీ గుర్తించింది. ఇందులో రూ.859.15 కోట్ల మేర ఆదాయాన్ని పీఎంఎల్ఏ నిబంధనల ప్రకారం జప్తు చేయడం/సీజ్ చేయడం/స్తంభింపచేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం-1999 లోని సెక్షన్ 37 ఏ కింద రూ.289.28 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసిందని మంత్రి తెలిపారు.

నో యువర్ కస్టమర్ (కేవైసీ) నిబంధనలు/ యాంటీ మనీ లాండరింగ్ (ఏఎంఎల్) ప్రమాణాలు/ టెర్రరిజం ఫైనాన్సింగ్ (సీఎఫ్టీ)/ అంశాల్లో బ్యాంకులు, ఆర్థిక సంస్థల బాధ్యతలపై మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) 2002 కింద ఆర్బీఐ మాస్టర్ సర్క్యులర్ జారీ చేసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ సర్క్యులర్ ప్రకారం, బ్యాంకులు ,ఆర్థిక సంస్థలు ఖాతాలను తెరవడానికి మరియు అనుమానాస్పద స్వభావం కలిగిన లావాదేవీలను పర్యవేక్షించడానికి ఖాతాలను ప్రారంభించే ముందు ఖాతాదారులను గుర్తించడానికి బ్యాంకులు ,ఆర్థిక సంస్థలు నిర్ణీత మార్గదర్శకాలు పాటించాలని ఆర్బీఐ తన సర్క్యులర్ ద్వారా సూచించింది. అదేవిధంగా అనుమానాస్పద లావాదేవీలపై నిఘా ఉంచి నగదు అక్రమ రవాణా అరికట్టాలని కూడా ఆర్బీఐ సర్క్యులర్ సూచించింది. అనుమానాస్పద లావాదేవీల వివరాలను సంబంధిత అధీకృత సంస్థకు తెలియజేయాలని బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

డిజిటల్ రుణాలకు సంబంధించి 2.9.2022 న ఆర్బీఐ మార్గదర్శకాలను ఆర్బిఐ జారీ చేసిందని మంత్రి తెలిపారు. రుణ సేవలు అందిస్తున్న సంస్థలు అనుసరించాల్సిన జాగ్రత్తలను మార్గదర్శకాల్లో ఆర్బిఐ స్పష్టం చేసింది. రుణం పొందిన వ్యక్తి ఖాతా నుంచి ఎటువంటి పాస్-త్రూ / పూల్ లేదా థర్డ్ పార్టీ ఖాతా లేకుండా నేరుగా రుణాన్ని పంపిణీచేయాలని, ఆర్ ఈ నియమించిన డిఎల్ఎ, ఎల్ఎస్ ల జాబితా ప్రచురించడం, కార్యకలాపాల వివరాలు ప్రచురించడం లాంటి చర్యలను అమలు చేయాలని సూచిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయని మంత్రి తన సమాధానంలో వివరించారు. వంటి చర్యలను సూచిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఆర్ఈలచే నిమగ్నమైన వీలు మరియు అజ్ఞాతాన్ని నివారించడానికి కార్యకలాపాల వివరాలు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : సీపీ రంగనాథ్

వరంగల్, ఫిబ్రవరి 9:పోలీస్, హోంగార్డ్స్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం ఈ కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ప్రారంభించారు. నేటి నుండి రెండు రోజుల పాటు నిర్వహించబడే ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందికి నిర్వహిస్తున్న కంటి పరీక్షల నిర్వహణ తీరు తెన్నులపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులు, కంటి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సిబ్బందికి కంటి అద్దాలు, మందులను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల వ్యక్తిగత శ్రద్ధ అవసరమని, ముఖ్యంగా కంటి సమస్యల పట్ల అశ్రద్ధ వహించవద్దని, ముఖ్యంగా సిబ్బంది, వారి కుటుంబాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న కుటుంబ సభ్యులకు కంటి వెలుగు కార్యక్రమం ద్వారా పరీక్షలు నిర్వహించుకోవాలని పోలీస్ కమిషనర్ సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డిసిపి ఎం.ఏ బారీ, అదనపు డిసిపి సంజీవ్, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, ఉప వైద్యాధికారులు డాక్టర్లు చొక్కయ్య, మదన్మోహన్, ఏసిపి నాగయ్య, ఆర్.ఐలు నగేష్, భాస్కర్, యూనిట్ డాక్టర్ విద్యారెడ్డితో పాటు ఇతర పోలీస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్ విజయవంతపు టెక్నాలజీలలో బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఒకటి: రిజర్వ్ బాంక్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:భవిష్యత్ విజయవంతపు టెక్నాలజీలలో బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఒకటని భారతీయ రిజర్వ్ బాంక్ తెలియజేసింది. అనేక ఉపయోగాలున్న ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎంతబాగా ఉపయోగించుకుంటామనే దాన్నిబట్టి దాని విస్తృతమైన ప్రయోజనం ఉంటుందని పేర్కొంది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి డాక్టర్ భగవత్ కిసన్ రావు కారద్ రాజ్యసభలో ఈరోజు ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో చెప్పారు.

బ్లాక్ చెయిన్ టెక్నాలజీ నవకల్పనాత్మక టెక్నాలజీలలో ఒకటిగా గుర్తింపు పొందిందని కూడా రిజర్వ్ బాంక్ తెలియజేసినట్టు మంత్రి పేర్కొన్నారు. నవ కల్పనలను వాటి రూపకర్తలు పరీక్షించి చూసుకోవటానికి కూడా రిజర్వ్ బాంక్ తగిన వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు.

భారతీయ బాంకులలో బ్లాక్ టెక్నాలజీ వాడకానికి సంబంధించి ఎలాంటి నిర్దిష్టమైన అంశాలనూ గుర్తించలేదని రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. అయితే, నీమాంతర చెల్లింపులకు సంబంధించి ఇందులో పాల్గొనే దేశాలు బ్లాక్ చెయిన్ ఆధారిత అప్లికేషన్స్ కొన్నింటిని పరీక్షించి చూసింది.

ప్రాణాంతక వ్యాధులను ముందస్తుగా గుర్తించడంపై నవీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం)లో భాగంగా క్యాన్సర్, డయాబెటిస్, కార్డియోవాస్కులర్ వ్యాధులు, స్ట్రోక్ (ఎన్పీపిడిసిఎస్) నివారణ నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమం కింద రాష్ట్రాలు/యుటీలకు సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. రాష్ట్రాలు/ యూటీల నుండి స్వీకరించిన ప్రతిపాదనలు వనరులకు లోబడి ఉంటాయి. క్యాన్సర్ ఎన్పీపిడిసిఎస్ లో అంతర్భాగం. ఈ కార్యక్రమం మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, మానవ వనరుల అభివృద్ధి, ఆరోగ్య కార్యక్రమాల ప్రోత్సాహం, అవగాహన కల్పన, స్క్రీనింగ్, ముందస్తు రోగ నిర్ధారణ, నిర్వహణ, క్యాన్సర్‌తో సహా సంక్రమేతర వ్యాధుల (ఎన్సీడిలు) చికిత్స కోసం తగిన స్థాయి ఆరోగ్య సంరక్షణ సదుపాయాన్ని సూచించడంపై దృష్టి పెడుతుంది. ఎన్పీపిడిసిఎస్ ఆధ్వర్యంలో 707 జిల్లా ఎన్సీడి క్లినిక్‌లు, 193 జిల్లా కార్డియాక్ కేర్ యూనిట్లు, 268 డే కేర్ సెంటర్లు, 5541 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఎన్సీడి క్లినిక్‌లు ఏర్పాటు అయ్యాయి. .సాధారణ ఎన్సీడి ల నివారణ, నియంత్రణ, స్క్రీనింగ్ కోసం జనాభా-ఆధారిత చొరవ అంటే మధుమేహం, రక్తపోటు మరియు సాధారణ క్యాన్సర్‌ల కోసం ఎన్ హెచ్ ఎం క్రింద, సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణలో భాగంగా దేశంలో ప్రారంభం అయింది. ఈ చొరవ కింద, 30 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు మూడు సాధారణ క్యాన్సర్‌లు అంటే నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార స్క్రీనింగ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సాధారణ క్యాన్సర్‌లను పరీక్షించడం అనేది ఆయుష్మాన్ భారత్ - హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ల క్రింద సర్వీస్ డెలివరీలో అంతర్భాగం.

ఆయుష్మాన్ భారత్- ఆరోగ్యం మరియు సంరక్షణ కేంద్రాలు (ఏబి-హెచ్ డబ్ల్యూ సిలు), ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలను ఎంపిక చేసిన వాటి నుండి సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ (సిపిహెచ్సి) కి విస్తరించిన ఎన్సీడీ సేవలతో సహా సమాజానికి దగ్గరగా ఉన్నాయి. ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్ పథకం ద్వారా సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కింద క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణ అంశం సామాజిక స్థాయిలో వెల్‌నెస్ కార్యకలాపాలు, లక్షిత కమ్యూనికేషన్‌ను ప్రోత్సహించడం ద్వారా బలోపేతం చేయడం అవుతుంది.30

ప్రజా శ్రేయస్సుకు పర్యావరణరక్షణ వ్యూహాలే కీలకం

-- డాక్టర్ భారత రవీందర్ -
- సైన్స్ రచయిత ఉ ఎన్విరాన్మెంటల్ ఆక్టివిస్ట్

హైదరాబాద్, ఫిబ్రవరి 9:నేడూ మన భూప్రపంచం అనేక పర్యావరణ సమస్యలను , సవాళ్లను ఎదుర్కొంటున్నది . ప్రపంచవ్యాప్తంగా ఆకస్మిక వాతావరణ మార్పులు , పర్యావరణ కాలుష్యం , గ్లోబల్ వార్మింగ్ , గ్లోబల్ కూలింగ్ ఎఫెక్ట్ , ఓజోన్ పొర క్షీణత ,గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలు , అణుయుద్ధాలు , దృవప్రాంతాలలో మంచు కరుగడం , భారీ భూకంప విస్ఫోటనాలు , తాగునీటి కొరత , స్వచ్ఛమైన గాలి అలభ్యత , ప్లాస్టిక్ వ్యర్థాల వెల్లువ , వ్యవసాయంలో విపరీతమైన రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వినియోగం , అపరిమిత పట్టణీకరణ ,కరోనా లాంటి మహమ్మారి వ్యాధులు ప్రబలడం వంటి సమస్యలు ఆందోళనకు కారణమవుతున్నాయి .ఈ సమస్యలన్నీటిని నియంత్రించి , పెరుగుతున్న జనాభా అవసరాలను తీరుస్తూ , భూగోళ సుస్థిరతను , ప్రజాశ్రేయస్సును ఎలా కాపాడుకోవాలి ! అనేవి మన ముందున్న ప్రధాన సవాళ్ళు . పరిణామక్రమంలో సుమారు 350 కోట్ల సంవత్సరాలజీవకోటీ చరిత్రలోప్రస్తుత మానవుడు (హోమోసెపియన్స్) ఏర్పడి కేవలం 44 లక్షల సంవత్సరాలే అయ్యింది .నాటి నుండి జ్ఞానవిప్లవం , వ్యవసాయ విప్లవాలతో ఎదిగిన మానవుడు ప్రకృతితో సహజీవనం చేస్తూ జీవిస్తున్నాడు . కానీ పారిశ్రామిక విప్లవం , శాస్త్ర సాంకేతిక విప్లవాల నేపథ్యంలో ప్రకృతి వరణమును మరిచి కేవలం బుద్ధి అవరణములో (నాలెడ్జ్ స్పియర్) లో సంచరిస్తూ స్వార్థపూరిత ఆలోచనలతో , వికృతమైన , విశృంఖలమైన , విధ్వంసకరమైన ఆవిష్కరణలతో మానవుడు పర్యావరణ వినాశనానికి పాల్పడుతున్నాడు . నేడు ఎన్నో శాస్త్ర సాంకేతిక , వైద్య ఫలాలను అనుభవిస్తూ , జనన మరణాల గుట్టును విప్పే ప్రయత్నాలను సైతం చేస్తున్న ఆధునిక మానవుడు ప్రస్తుతం కరోనా అనే కంటికి కనబడని ఒక సూక్ష్మజీవి దెబ్బకు విలవిలలాడుతుండటం ఆశ్చర్యకరం . ఈ సంక్షోభానికి గల కారణాలను బుద్ధిజీవులుగా , ఆలోచనపరుడైన మానవుడిగా (హోమో ఫెబర్) మనం సులభంగానే అర్థం చేసుకోవచ్చును . ప్రధానంగా1 వాతావరణ మార్పులు 2 .తీవ్ర కాలుష్యం 3. మహమ్మారి వ్యాధుల ప్రబలవ్యాప్తి 4. సాంకేతిక దాడి (టెక్నాలజీ అటాక్) అను అంశాలు భూమిపై మానవాళి భద్రతను మరియు మనుగడను సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి .

సంక్షోభంలో మానవాళి మనుగడ :ప్రకృతి నియమాలకు విరుద్ధంగా అభివృద్ధి , ఆధునికత , నవనాగరికత , లగ్జరీ లైఫ్ పేరుతో మానవుని మతిమాలిన వికృతి చర్యలతో అవసరానికి మించిన ప్రకృతి వనరుల దుర్వినియోగం వల్ల కోటానుకోట్ల సంవత్సరాల చరిత్ర గల భూమి , కేవలం గత 300 ఏండ్ల నుండి ' కాలుష్య కసారం ' గా మారుతోంది . విచక్షణా రహితంగా అడవుల నరికివేత , గ్రీన్ హౌస్ వాయువుల విడుదల , రేడియోధార్మిక వ్యర్థాలు , భూవినియోగ పద్ధతుల మార్పుల వంటి మతిమాలిన చర్యలు , భూకంపాలు ,సునామీలు , అగ్ని పర్వతాల భారీ విస్ఫోటనాలు , వేడి గాలులు (హీట్ వేవ్స్) వంటి సహజ విపత్తులు , భూతాపం వల్ల దృవాల వద్ద మంచు కరుగడం , కొన్ని ప్రాంతాలలో అతిచల్లదనం వల్ల అత్యంత వేగంగా వాతావరణ మార్పులు చోటు చేసుకొంటున్నాయి .పెరుగుతున్న ప్రపంచ జనాభా కారణంగా నీరు , విద్యుత్ , ఇందనాలు , ఖనిజ వనరులకు గిరాకీ పెరిగి తీవ్ర కాలుష్యానికి దారితీస్తున్నది . నేడు మనం పీల్చే గాలి , తాగే నీరు , తినే ఆహారం అన్నీ కలుషితమై మానవ మనుగడను ప్రశ్నిస్తున్నాయి . ఇటీవల 184 దేశాలకు చెందిన సుమారు 1700 మంది ప్రపంచ శాస్త్రజ్ఞుల బృందం సమావేశమై కాలుష్యం , పర్యావరణ విధ్వంసంపై " సెకండ్ గ్లోబల్ వార్నింగ్ టు హ్యూమానిటీ -2017 " పేరున భూమి ప్రమాదంలో చిక్కుకుందని హెచ్చరించిది . ప్రస్తుతం జరిగే అనుచిత వాతావరణ మార్పులను " ఎన్విరాన్ మెంటల్ ఎమర్జెన్సీ " గా పేర్కొంటూ, ఈ పరిస్థితిలో పెద్ద ఎత్తున మార్పులేమీ జరుగకపోతే చెప్పలేనంత విషాదాలకు దారి తీస్తుందని 2019 వ సంవత్సరంలో 153 దేశాలకు చెందిన 11000 మంది శాస్త్రజ్ఞుల బృందం హెచ్చరించిన విషయం కూడా గమనించాలి . తీవ్రకాలుష్యం కారణంగా స్త్రీ , పురుషులలో ప్రత్యుత్పత్తి అవయవాలు కుంచించుకపోవడం వల్ల పునరుత్పత్తి సామర్థ్యం (ఫెర్టిలిటీ కెపాసిటీ) క్రమేపీ తగ్గుతోందని ప్రముఖ అమెరికన్ పర్యావరణవేత్త డాక్టర్ ష్నా ష్నాన్ తన తాజా పుస్తకం " కౌంట్ డౌన్ (2021)" లో ఆందోళన వ్యక్తం చేసింది . నానాటికీ పెరిగిపోతున్న ఈ కాలుష్యపు ముప్పు మానవ జాతి మనుగడకే పెనుసవాల్ విసురుతోందని కూడా హెచ్చరించింది .

మానవచరిత్రలో నాటి నుండి నేటి వరకు వ్యాధి జనకాలైన బాక్టీరియా , వైరస్ లు మహమ్మారి వ్యాధులుగా మారి కోట్లాది మందిని బలిగొన్న సంఘటనలు చాలా ఉన్నాయి . క్రీ.శ 541 లో బాక్టీరియా వల్ల కలిగిన ప్లేగువ్యాధితో సుమారు 3 కోట్ల మంది చనిపోయి ఉంటారని అంచనా . వైరస్ లు ఆకస్మిక ఉత్పరివర్తనలతో తమ జెనటిక్ కోడ్ మార్చుకుంటూ రేబిస్ , ఆంత్రాక్స్ , ఏయిడ్స్ , డెంగ్యూ , స్వైన్ ఫ్లూ , బర్డ్ ఫ్లూ , చికెన్ గున్యా , ఎబోలా , జికా , హంటా , సార్స్ మెర్స్ వంటి రూపాంతరం చెందిన వైరస్ వ్యాధుల వల్ల లక్షలాది మంది బలైనారు . ఇప్పటికీ 100 ఏండ్ల క్రితం క్రీ.శ. 1918 లో మొదలైన స్పానిష్ ఫ్లూ మహమ్మారి వల్ల సుమారు 5 కోట్ల మంది చనిపోయారు . తాజాగా అత్యంత వేగంగా విస్తరిస్తున్న కరోనా వైరస్ (కోవిడ్?19) వల్లఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా 68 లక్షలకు పైగా మరణాలు సంభవించాయని గణాంకాలు చెబుతున్నాయి .

తాజాగా బిఎఫ్ 7 సబ్ వేరియంట్ వ్యాప్తి తో చైనా లో ఫోర్త్ వేవ్ ప్రారంభమైందని , సరైన చర్యలు , తగు జాగ్రత్తలు తీసుకోకుంటేమన దేశంలోనూ వ్యాప్తి చెంది ఎంతో ప్రాణ నష్టాన్ని చవిచూడవల్సివస్తుందని అంటువ్యాధి నిపుణులు అంచనా వేస్తున్నారు .నేడు మనం టెక్నాలజీ యుగంలో బతుకుతున్నాం . మన భౌతిక జీవనం సంపూర్తిగా శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పైనే ఆధారపడిన అపూర్వ కాలం ఇది . టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించగలిగితే అది మన సమాజనికి సమగ్ర సంపదనిస్తుంది మరియు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది . లేకపోతే టెక్నాలజీ మన మీద దాడి చేసి సమాజాన్ని అల్లకల్లోలం చేస్తుంది . ఈ క్రమంలో 21 వ శతాబ్దంలో బయో టెక్ , ఇన్ఫో టెక్ ల కలయిక వచ్చే సవాల్లే పెద్దవి . అణుయుద్ధాలు , రసాయనిక ఆయుధాలతో దాడి (కెమికల్ వార్) , సూక్ష్మజీవుల దాడి (బయో వార్) , సైబర్ దాడి , ఆగ్రోటెర్రరిజం , ఫుడ్ టెర్రరిజం లాంటివన్నీ టెక్నాలజీ ముసుగులో జరుగుతున్న దాడులే . భవిష్యత్తులో వీటి వల్ల మానవ జాతికి ప్రమాదం పొంచి ఉన్నది . " మనవునిలో విజ్ఞానంతో పాటు వివేకం (విజ్డమ్) పెరుగక పోతే ఆ విజ్ఞానం పేను విషాదాన్నే మిగుల్చుతుంది " అని చెప్పిన బ్రిటిష్ ఫిలాసఫర్ బర్ట్రెండ్ రస్సెల్ మాటలు గుర్తెరిగి మసులుకోవాలి . లేకుంటే టెక్నాలజీ దాడిలో మానవాళికి సంక్షోభం తప్పదు .ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు ప్రత్యక్ష , పరోక్ష కారణం భూతాపం అని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు . ఈ సందర్భంగా ప్రముఖ అమెరికన్ ఆస్ట్రో ఫిజిసిస్ట్ మరియు నార్త్ కరోలినా స్టేట్ యూనివర్సిటీ పరిశోధకుడు డాక్టర్ కేటీ మాక్ తన తాజా పుస్తకం 'ది ఎండ్ ఆఫ్ ఎర్రథింగ్ (2020)' లో విశ్వవినాశనం గూర్చి... " హీట్ డెత్ ప్రక్రియ ద్వారా విశ్వం వ్యాకోచంచి , వ్యాకోచించి సంకోచిస్తుంది , అన్నీ క్షీణిస్తాయి , కాంతి హీనమవుతాయి " అని చెప్పాడు. మనిషి మనుగడ పరిమితిని మించి హీట్ వేవ్స్ వీచే ప్రపంచదేశాలలో మొదటి దేశంగా భారత్ మారవచ్చని , రానున్న రోజుల్లో మనం తట్టుకోలేనంతగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని , ఈ వేడిగాలులు భారత ఉపఖండం ఆర్థిక ఉత్పాదకతను కూడా దెబ్బ తీస్తుందని ఇటీవల విడుదలైన వరల్డ్ బ్యాంక్ నివేదిక తెలిపింది . ప్రకృతిని కాపాడుకుండా , పునరుద్ధరించకుండా భూతాపొన్నతిని 1.5 డిగ్రీలకు పరిమితం చేయడం అసాధ్యమని కెనడా జీవవైవిధ్య సదస్సు ? 2022 (కాప్-15) హెచ్చరించింది . ఇప్పటికైనా పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి , కృషి చేయడం అత్యంత అవశ్యమని వరల్డ్ ఎకనామిక్ ఫోరం " వాతావరణ మార్పులు ? భవిష్యత్తు విపత్తులు " పేరున జరిపిన సర్వే రిపోర్ట్ -2022 లో పేర్కొన్నది . కనుక పాలకులు మరియు ప్రజలు సమిష్టిగా పర్యావరణ రక్షణ వ్యూహాల అమలుకు , ఆచరణకు నిరంతరం కృషి జరపాలి .

వ్యూహాల ఆచరణే ముఖ్యం: 2050 నాటికి ప్రపంచ జనాభా 900 కోట్లకు చేరనుందని అంచనా ! మన దేశ జనాభా 160 కోట్లకు చేరుతుందని గణాంకాలు చెబుతున్నాయి . వీరి అభివృద్ధి , అవసరాలు తీర్చడానికి ఇప్పటికన్నా ప్రకృతి వనరులను ఎక్కువగా వినియోగించవల్సి ఉంది . ఈ తరుణంలో మన లక్ష్యాల తీరును సమీక్షించుకొంటూ దేశాలు -ప్రజల మధ్య సమ్మిళితాన్ని ప్రోత్సహించే పర్యావరణ రక్షణ వ్యూహాలను అమలు పరిచే అవకాశాలను సంపూర్ణంగా ఉపయోగించుకోవాలి . ప్రస్తుత వర్యావరణ వివత్కర పరిస్థితులనేపథ్యంలో పాలకులు మరియు ప్రజలు వర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ సష్టాన్ని తామే కొని తెచ్చుకొంటున్న ' భస్మాసుర ప్రవృత్తి ' ని విడనాడాలి . ప్రభుత్వాలు ప్రకృతి పరంగా సహజ క్రియలు , హరిత సాంకేతిక ఆవిష్కరణలు , పర్యావరణ పునరుద్ధరణ , పున : ప్రతిష్టకు వినూత్న ఆలోచనలను ప్రోత్సహించాలి . కర్బన ఉద్గారాల ప్రభావాన్ని తగ్గించే విధంగా హరిత ఉదజని భారీ విస్తరణపై భారత్ దృష్టి పెట్టి ప్రపంచ దేశాలకు మార్గదర్శకం కావాలి . అడ్డు అదుపు లేకుండా వాడబడుతున్న బొగ్గు , శిలాజ ఇంధనాల వినియోగాన్ని దశల వారీగా ఎత్తివేసే దిశగా నిరంతరం కృషి జరుగాలి . సంప్రదాయ ఇంధన పొదుపుపై మరియు సంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర , పవన , అలల శక్తి వనరుల వినియోగంపై సామాన్య జనానికి అవగాహనా కార్యక్రమాలను ముమ్మరం చేయాలి .మన దేశంలో పర్యావరణానికి హాని కలుగకుండా పంటల ఉత్పాదకతను మెరుగుపరచడానికి ఉద్దేశించిన నిత్యహరితవిప్లవం కోసం టెక్నాలజీని అభివృద్ధి పరచాలి . సేంద్రీయ వ్యవసాయం , హరిత వ్యవసాయం , మైక్రో ఆర్గానిజం ఆధారిత వ్యవసాయం , పర్యావరణహిత వ్యవసాయం మొదలగు విభిన్న స్వావలంబన విధానాలు అందుబాటులో ఉండే " డూ ? ఎకాలజీ " వైఖరిని ప్రజలలో పాదుకొల్పాలి .

తప్పని సరిగా వర్షపు నీటిని నిల్వ చేయడం , రొటేషన్ పద్ధతిలో ఖరీఫ్ , రబీ కాలాలలో చిక్కుళ్లు , కంది ,పెసర తదితర పంటలు వేయాలి . నీటి అవసరం తక్కువగా ఉండే రాగి , సజ్జ లాంటి తృణ ధాన్యాలు , నూనెగింజలు , పశుదాణా వంటి సంప్రదాయ పంటలను విత్తన మార్పిడి కోసం పునరుద్ధరించి ఉత్పాదకతను పెంచాలి .దీనివల్ల రైతుకు , దేశానికి విజయం కలుగుతుంది. స్వచ్ఛభారత్అభియాన్ లాంటి పర్యావరణ పారిశుద్ధకార్యక్రమాన్ని నిరంతరకార్యక్రమంగా నిర్వహించి , దేశాన్ని క్లీన్ ఇండియా గా మార్చాలి . దేశంలోనే అతిపెద్ద హరిత కార్యక్రమం " తెలంగాణకు హరితహారం " వంటి మెగా ప్లాంటేషన్ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరించి దేశాన్ని హరితమయం చేయాలి .

" మిషన్ కాకతీయ పథకం " స్ఫూర్తిగా దేశవ్యాప్తంగా ఉన్న చెరువులను అభివృద్ధి పరిచి సాగునీటిని అందించి దేశాన్ని సస్యశ్యామలం చేయాలి . జల్ జీవన్ మిషన్ , మిషన్ భగీరథ కార్యక్రమాల ద్వారా దేశ ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించే కార్యక్రమాలను ముమ్మరం చేయాలి .

నిధులను ఒక అకౌంట్‌లో నుంచి మరో అకౌంట్‌కు ఎలా బదిలీ చేస్తారు

-ఏ పి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

అమరావతి ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పంచాయతీ నిధులను ప్రభుత్వం మళ్లించిందంటూ హైకోర్టు లో పిటిషన్ దాఖలైంది. రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్ వేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది వీరారెడ్డి వాదనలు వినిపించారు. నిధులను ఒక అకౌంట్‌లో నుంచి మరో అకౌంట్‌కు ఎలా బదిలీ చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఫండ్స్ దుర్వినియోగం కాకూడదు కదా అని ప్రభుత్వాన్ని ధర్మాసనం క్వశ్చన్ చేసింది. ఒక్కోసారి ఒక అకౌంట్ నుంచి మరో అకౌంట్‌కు బదిలీ చేసినా, తరువాత మళ్లీ నిధులను ఒరిజినల్ అకౌంట్‌కు తీసుకురావాలి కదా అని అడిగింది. మూడు నెలలు అయినా కౌంటర్ దాఖలు చేయకపోవడం పట్ల ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. పంచాయతీలకు వచ్చిన నిధులను ప్రభుత్వం డ్రా చేసుకోవడంతో గ్రామాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టుకు న్యాయవాది వీరారెడ్డి చెప్పారు. పంచాయతీల్లో నిధుల కొరతతో అసలు పనులు జరగడం లేదని స్పష్టం చేశారు. తమ నిధులను వాడేసుకున్న ప్రభుత్వం వెంటనే వాటిని పంచాయితీ అకౌంట్‌లకు బదిలీ చేయాలని పిటిషనర్ కోరారు. తదుపరి విచారణను ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

కారు-పతంగ్.. దోస్తాన కటీఫా?

హైదరాబాద్ ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);నిన్నమొన్నటి వరకు 'దోస్త్ మేరా దోస్త్' అన్నట్లుగా సాగిన బీఆర్ఎస్ మజ్లిస్ పార్టీల ఐక్యత.. ఒక్కసారిగా మారిపోవడానికి కారణమేంటి? నిజంగానే మజ్లిస్ అన్నంత పని చేయనుందా? అందుకు తగ్గట్లుగా గ్రౌండ్ లెవెల్‌లో హోంవర్క్ పూర్తి చేసిందా?..అంతే అవుననే సమాదానం వినవస్తుంది.తెలంగాణ ఉద్యమ సమయంలో మజ్లిస్ తన వైఖరిని విస్పష్టంగా చెప్పేసింది. తాము సమైక్యవాదానికి కట్టుబడి ఉంటామని ప్రకటించింది. శ్రీకృష్ణ కమిటీ నివేదిక వచ్చాక.. సమైక్యంగా ఉండడం కుదరకపోతే.. రాయల తెలంగాణ ప్రతిపాదనకు తాము మొగ్గుచూపుతామని ఆ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. అలా ప్రత్యేక తెలంగాణ సాధనను వ్యతిరేకించిన మజ్లిస్ పార్టీతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దోస్తీ కట్టడానికి కారణమేంటి? ఈ ప్రశ్నకు స్వయంగా సీఎం కేసీఆర్ ఓ ప్రెస్‌మీట్‌లో బదులిచ్చారు. "తెలంగాణను సాధించుకున్నాం. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. కానీ, అంతలోనే మాపై(ప్రభుత్వంపై) కుట్రలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వాన్ని కూల్చివేసే వ్యూహాలు మొదలయ్యాయి. ఇంత కష్టపడి, అమరుల త్యాగాలతో సాధించిన తెలంగాణను మళ్లీ వలసవాదులు తమ గుప్పిట్లోకి తీసుకోవాలనుకుంటున్నారని బాధపడుతున్న సమయంలో ఢిల్లీ నుంచి అసదుద్దీన్ ఫోన్ చేశారు. కేసీఆర్ సాబ్.. మీ ప్రభుత్వానికి ద్రోహాలేదు. మా ఏడుగురు ఎమ్మెల్యేల మద్దతు మీకుంటుందని అన్నారు. ప్రభుత్వానికి అండగా నిలిచారు. అలాంటి పార్టీ మాకు నిజంగా మిత్రపక్షమే" అని కేసీఆర్ ఆ ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు. అప్పటి నుంచి ఇరుపార్టీలు ఒక అండర్‌స్టాండింగ్‌తో ముందుకు సాగాయి. 2018 ఎన్నికల్లో కూడా బయటకు కలిసినట్లు లేకున్నా.. కొన్ని నియోజకవర్గాల్లో స్నేహపూర్వక పోటీగా అభ్యర్థులను బరిలోకి దింపాయి.

అన్ని గ్రామ పంచాయతీలలో ఫిబ్రవరి 28 లోగా వంద శాతం పన్ను వసూళ్లు కావాలి

-ఆక్టివ్ లేబర్లో 50 శాతం లేబర్ మొబ లైజేషన్ కావాలి.
-వైకుంఠ రథాలు వైకుంఠధామాలను వినియోగంలోకి తీసుకురావాలి.
-చెత్త అమ్మకం ద్వారా ఆదాయం పెంచుకోవాలి.
-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, ఫిబ్రవరి 09(నేటి నిజం ప్రతినిధి) జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈనెల 28 లోగా వంద శాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.

9బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఏపీడి లు, డి ఎల్ పి ఓ లు ,ఎంపీ ఓ లు, ఎంపీడీవోలు, ఏపీవోలు, పంచాయతీ సెక్రెటరీ, తదితరులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.

9ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఆక్టివ్ లేబర్లో 50 శాతం లేబర్ మొబ లైజేషన్ చేయాలని స్పష్టం చేశారు. చేసిన పనికి సంబంధించి ప్రాపర్ గా రికార్డు చేయాలన్నారు. పనిచేసిన దానికి సంబంధిత లేబర్ లకు పే స్లిప్స్ ఇవ్వాలని సూచించారు. ఈజీఎస్ కింద ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 20 పనులు శల్ఫ్‌లో ఉండాలని , శ్రమ శక్తి సంఘాలతో సమావేశం నిర్వహించి ఆయా పనుల లిస్టును ఇవ్వాలన్నారు.

ఫీ జిబుల్ వర్క్స్ ఉండాలని తెలిపారు. పలువురు పంచాయతీ సెక్రెటరీల అలసత్వం నిర్లక్ష్య ధోరణిపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

ప్రతి వ్యక్తికి జీవించే హక్కు లాగే పని చేసే హక్కు ఉందన్నారు. పని కల్పించాలని అడిగిన వారికి ఈ జీ ఎన్ లో 15 రోజుల్లోగా పని కల్పించాలన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు ఉంటాయని సూచించారు.

చెత్త అమ్మకంతో గ్రామపంచాయతీలకు ఆదాయం సమకూరాలని తెలిపారు. ప్లాంటేషన్ కు రెగ్యులర్గా వాటరింగ్ చేయాలని ఆదేశించారు. ట్యాంకర్ ద్వారా వాటరింగ్ చేయడంతో ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని, ఆ దిశగా ఎంపీడీవోలు, ఎంపీలు, పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలన్నారు. ట్యాంక్ ద్వారా చెట్లకు నీరు పట్టడం ద్వారా గ్రామపంచాయతీకి ఎంత ఆదాయం వచ్చిందన్న వివరాలు సమర్పించాలనిసూచించారు.మొక్కలను సంరక్షించాలని, ప్రత్యేకించి రోడ్ సైడ్ ప్లాంటేషన్ రెవెన్యూ ప్లాంటేషన్ సరిగ్గా ఉండాలన్నారు. మొక్కలను మీరు కాపాడండి మొక్కలు మిమ్మల్ని కాపాడుతాయని హితవు పలికారు.

వైకుంఠధామాలు, వైకుంఠ రథాలు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. వైకుంఠధామాల చుట్టూ బయోఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, సెగ్రీ గేషన్ జరగాలని, తడి చెత్త కంపోస్ట్ తయారు కావాలని, తడి పొడి చెత్త అమ్మకంతో గ్రామపంచాయతీలకు ఆదాయం సమకూరాలన్నారు. వచ్చిన ఆదాయంలో పంచాయతీ కార్మికులకు అవసరమైన నూనె, సబ్బులు తదితర వస్తువులతో కిట్ ఇవ్వాలని సూచించారు.

ఆసరా పింఛన్లకు అర్హత ఉన్న ఎవరు మిస్ కావద్దని, ఉంటే గుర్తించి వారి దరఖాస్తులను ఈనెల 23 లోగా ఎంపీడీవోలకు పంపాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. ఆయా ప్రతిపాదనలను వెంటనే

డి ఆర్ డి ఓకు సమర్పించాలని ఎంపీ డీ వోలకు ఆదేశించారు. పింఛన్లకు సంబందించి ఎలాంటి పెండింగ్ ఉండరాదన్నారు.

నర్సరీలు వంద శాతం జర్మినేషన్ కావాలన్నారు.

ఎంపీడీవోలు,ఎం పి ఓ లు ఆయా విషయాలలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, అదనపు పీడీలు,

డి ఎల్ పి ఓ లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, ఫిబ్రవరి 9: (నేటినిజం ప్రతినిధి): దేవాలయాల అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ వీరభద్ర స్వామి- శ్రీ బంగారు పోచమ్మ- శ్రీ మదన పోచమ్మ పున: ప్రతిష్ట- సహిత నూతన పుష్కరిణి ప్రారంభ మహోత్సవంలో ఎమ్మెల్యే దాసరి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దాతలచే నిర్మించే నూతన గృహ వనతి సముదాయానికి ఎమ్మెల్యే దాసరి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందని, మల్లన్న ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. నూతన పుష్కరిణి నిర్మాణం పూర్తయితే భక్తులకు పుణ్య స్నానాలు చేసేందుకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అలాగే నూతన గృహ వనతి సముదాయం నిర్మించేందుకు ముందుకు వచ్చిన దాతలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ కునారపు రేణుకాదేవి, ఓదెల ఆలయ ఛైర్మెన్ మేకల మల్లేశం యాదవ్, జడ్పీటీసీ గంట రాములు, మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఛైర్మెన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, రైతు సమితి మండలాధ్యక్షుడు కావటి రాజు, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు ఆళ్ల రాజిరెడ్డి, ఆకుల మహేందర్, ఓదెల ఆలయ ధర్మకర్తలు కనికిరెడ్డి సతీష్, అరెల్లి మొండయ్య, కర్రె కుమారస్వామి, మూడెత్తుల శ్రీనివాస్, చింతం వెంకటస్వామి, దాసరి రాజయ్య, బత్తుల రమేష్, దుగ్యాల నర్సింగరావు, రౌతు స్వర్ణలత, పోసాని శ్రీనివాస్, పెగడ రమేష్, పరుపాటి నరేందర్ రెడ్డి, దూపం వీర భద్రయ్య, అనుబంధ సంఘాల అధ్యక్షులు మ్యాడగొని శ్రీకాంత్, మహేష్, కుమారస్వామి, పొచెట్టి, గుండేటి మధు, పోతుగంటి రాజు, పోతర్ల శ్రీనివాస్, గుర్రం పద్మ, వస్త్రంనాయక్, సర్వర్, రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

వేములవాడ లో ఫిబ్రవరి 17వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు మహా శివరాత్రి జాతర

- సాధారణ భక్తులే కేంద్రంగా భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు ఉండాలి
-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 9: (నేటినిజం ప్రతినిధి): ఈ జిల్లా పేరే శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి పేరున ఉంది... ఈ ఐడెంటిటీ నీ నిలబెట్టుకుంటూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే అతి పెద్ద మహాశివరాత్రి జాతరను అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో సమిష్టిగా సక్సెస్ చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సాధారణ భక్తులే కేంద్రంగా భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు ఉండాలన్నారు.వేములవాడ లో ఫిబ్రవరి 17వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు మహా శివరాత్రి జాతర జరగనున్న నేపథ్యంలో జాతర ఏర్పాట్ల పై గురువారం వేములవాడ ఆలయంలోని ఓపెన్ స్లాబ్‌లో వివిధశాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ అనురాగ్ జయంతి సమన్వయ సమావేశం నిర్వహించారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా అదనపు కలెక్టర్ లు బి సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్, ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణ ప్రసాద్ లు పాల్గొన్నారు.జాతరలో ట్రాన్స్పోర్ట్, పార్కింగ్, రోడ్ల మరమ్మతులు, అకామిడేషన్, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, బందోబస్తు, ప

దేశ ఆర్థిక, సామాజిక అవసరాలకు అనుగుణంగా సహకార వ్యవస్థ బలోపేతానికి చేయడానికి సహకార మంత్రిత్వ శాఖ ఏర్పడిన తర్వాత పటిష్ట చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:నూతన జాతీయ సహకార విధానం రూపకల్పన కోసం శ్రీ సురేష్ ప్రభాకర్ ప్రభు అధ్యక్షతన కేంద్రం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటుచేసిందని కేంద్ర సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా వెల్లడించారు. ఈ రోజు లోక్ సభలో ' సహకారంపై జాతీయ విధానం' అంశంపై ఓకే సభ్యుడు అడిగిన ప్రశ్నకు శ్రీ షా లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. 2022 సెప్టెంబర్ 2న శ్రీ సురేష్ ప్రభాకర్ ప్రభు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీలో సహకార రంగానికి చెందిన నిపుణులు, జాతీయ/రాష్ట్ర/జిల్లా ప్రాథమిక సహకార సంస్థల ప్రతినిధులు, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన కార్యదర్శులు (సహకారం),రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఆర్ సి ఎస్ , కేంద్ర మంత్రిత్వ శాఖలు/ విభాగాల అధికారులు కమిటీ సభ్యులుగా ఉంటారు.' సహకారం ద్వారా సమృద్ధి' విధానం సాకారం అయ్యేలా నూతన సహకార విధానం రూపుదిద్దుకుంటుంది. సహకారం ఆధారిత ఆర్థిక అభివృద్ధి సాధించడానికి, దేశంలో సహకార ఉద్యమాన్ని పటిష్టం చేయడానికి, క్షేత్ర స్థాయికి సహకార ఉద్యమ ఫలాలు చేరేలా చూడడానికి నూతన విధానం తోడ్పడుతుంది. నూతన సహకార విధానం రూపకల్పన కోసం ప్రభుత్వం సంబంధిత వర్గాలతో చర్చలు జరిపి, విధాన రూపకల్పన కోసం కేంద్ర మంత్రిత్వ షాకులు/ విభాగాలు, రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు/ జాతీయ సహకార సమాఖ్యలు, సంస్థలతో పాటు ప్రజల నుంచి కూడా సలహాలు, సూచనలు ఆహ్వానించింది. సేకరించిన సమాచారం, అందిన సలహాలు, సూచనలు, సిఫార్సులను జాతీయ స్థాయి కమిటీ విశ్లేషించి

నూతన విధానం ముసాయిదాను రూపొందిస్తుంది.

సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటైన తర్వాత దేశ ఆర్థిక, సామాజిక అవసరాలకు అనుగుణంగా దేశంలో సహకార వ్యవస్థను పటిష్టం చేయడానికి కేంద్ర ఈ క్రింది చర్యలు అమలు చేస్తోంది.

1. . పీఏసీఎస్ ల కంప్యూటరీకరణ: ఈఆర్పీ ఆధారిత విధానంతో పనిచేసే కామన్ నేషనల్ సాఫ్ట్ వేర్ ద్వారా దేశంలో పనిచేస్తున్న 63,000 ప్రాథమిక సహకార సంఘాలను అనుసంధానం చేయడానికి 2,516 కోట్ల రూపాయల ఖర్చుతో ప్రక్రియ ప్రారంభమైంది.

2. పీఏసీఎస్ లకు మోడల్ ఉప చట్టాలు : పాడి పరిశ్రమ, చేపల పెంపకం, గోదాముల ఏర్పాటు, ఎల్పీజీ/ పెట్రోల్/ గ్రీన్ ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీ, బ్యాంకింగ్ కరస్పాండెంట్లు, సీఎస్ సీ వంటి 25కు పైగా వ్యాపార కార్యకలాపాలను పీఏసీఎస్ లు చేపట్టేందుకు వీలుగా ఆయా రాష్ట్ర సహకార చట్టం ప్రకారం వాటిని స్వీకరించేందుకు రూపొందించిన మోడల్ ఉప చట్టాలు రూపొందించారు.

3. కామన్ సర్వీస్ కేంద్రాలుగా పీఏసీఎస్ లు: పీఏసీఎస్ పనితీరు మెరుగు పరిచి ఆర్థికంగా నిలదొక్కుకునేలా చూసి, గ్రామ స్థాయిలో ఈ- సేవలు అందించి, గ్రామా స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కామన్ సర్వీస్ కేంద్రాలుగా పీఏసీఎస్ పనిచేసేలా చూసేందుకు సహకార మంత్రిత్వ శాఖ, ఎలక్ట్రానిక్స్ , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, నాబార్డు, సీఎస్ సీ-ఎస్పీవీ ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

4. జాతీయ సహకార సమాచార నిధి : విధాన రూపకల్పన, అమలులో భాగస్వాములను సులభతరం చేయడానికి దేశంలో సహకార సంఘాల ప్రామాణిక , నవీకరించిన సమాచార భాండాగారం తయారీ ప్రారంభమైంది.

5. జాతీయ సహకార విధానం: 'సహకారం ద్వారా -సమృద్ధి' దార్శనికతను సాకారం చేయడానికి దోహదపడే నూతన సహకార విధానాన్ని రూపొందించడానికి దేశవ్యాప్తంగా నిపుణులు, భాగస్వాములతో కూడిన జాతీయ స్థాయి కమిటీ ఏర్పాటు అయ్యింది.

6. ఎంఎస్సీఎస్ చట్టం, 2002 కు సవరణ: 97వ రాజ్యాంగ సవరణ నిబంధనలు చేర్చడానికి, పాలనను బలోపేతం చేయడానికి, పారదర్శకతను పెంచడానికి, బహుళ రాష్ట్ర సహకార సంఘాల్లో జవాబుదారీతనాన్ని పెంచడానికి, ఎన్నికల ప్రక్రియను సంస్కరించడానికి జాతీయ స్థాయిలో అమలు జరుగుతున్న ఎంఎస్సీఎస్ చట్టం, 2002 ను సవరించే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

7. జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్: వివిధ రంగాల్లో జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ కార్యక్రమాలు అమలు చేస్తోంది. స్వయం సహకార గ్రూపుల కోసం స్వయంశక్తి సహకార్ , దీర్ఘకాలిక వ్యవసాయ రుణాల కోసం 'జింకవాది క్రిషక్ సహకర్', పాడి పరిశ్రమకు 'డెయిరీ సహకార్ ', చేపల పెంపకానికి 'నీల్ సహకార్ ' వంటి కొత్త పథకాలు అమలు జరుగుతున్నాయి. . 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకాల మొత్తం రూ.34,221 కోట్ల ఆర్థిక సహాయం పంపిణీ చేయడం జరిగింది.

8.సభ్యులకు రుణాలు అందిస్తున్న సంస్థల్లో క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ట్రస్ట్ :: రుణాల్లో సహకార సంఘాల వాటాను పెంచడానికి సీజీటీఎంఎస్ పథకంలో ఎంఎల్ఐ సంస్థలుగా నాన్ షెడ్యూల్డ్ యూసీబీలు, ఎస్టీసీబీలు గుర్తింపు.

9. జెమ్ పోర్టల్ లో 'కొనుగోలుదారులు' గా సహకార సంఘాలు: జెమ్ పోర్టల్ లో 'కొనుగోలుదారు'గా నమోదు చేసుకోవడానికి సహకార సంఘాలకు అనుమతి మంజూరు అయ్యింది. దీని ద్వారా దాదాపు 40 లక్షల మంది విక్రేతల నుంచి వస్తువులు, సేవలు పారదర్శకంగా చౌకగా సులభంగా కొనుగోలు చేయడానికి సహకార సంఘాలకు అవకాశం కలుగుతుంది.

10. సహకార సంఘాలపై సర్చార్జి తగ్గింపు: 1 కోటి రూపాయల నుంచి 10 కోట్ల రూపాయల మధ్య ఆదాయం ఉన్న సహకార సంఘాలకు సర్చార్జి 12 శాతం నుంచి 7 శాతానికి తగ్గింది.

11. కనీస ప్రత్యామ్నాయ పన్ను తగ్గింపు: సహకార సంఘాలకు మ్యాట్ 18.5 శాతం నుంచి 15 శాతానికి తగ్గింది.

12. ఐటీ చట్టంలోని సెక్షన్ 269ఎస్టీ కింద ఉపశమనం: ఐటీ చట్టంలోని సెక్షన్ 269ఎస్టీ కింద సహకార సంఘాలు ప్రతి లావాదేవీలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు వివరణ ఇచ్చారు.

13. కొత్త సహకార సంఘాలకు పన్ను రేటు తగ్గింపు: 2023-24 కేంద్ర బడ్జెట్ లో 2024 మార్చి 31 వరకు తయారీ కార్యకలాపాలను ప్రారంభించే నూతన సహకార సంఘాల నుంచి ప్రస్తుత రేటు 30% కాకుండా 15% సర్చార్జి వసూలు చేయడం జరుగుతుంది.

14. పీఏసీ లు , పీసీఏఆర్డీబీ ల డిపాజిట్ సేకరణ , రుణాల పరిమితి పెంపు: పీఏసీ లు , పీసీఏఆర్డీబీ ల డిపాజిట్, రుణాల పరిమితిని రూ.20 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచుతూ 2023-24 కేంద్ర బడ్జెట్లో ప్రకటన చేశారు.

15. టీడీఎస్ పరిమితి పెంపు: సహకార సంఘాల నగదు ఉపసంహరణ పరిమితిని టీడీఎస్ కి గురికాకుండా ఏడాదికి రూ.కోటి నుంచి రూ.3 కోట్ల కు పెంచుతున్నట్లు 2023-24 కేంద్ర బడ్జెట్ లో ప్రకటించారు.

16. చక్కెర సహకార మిల్లులకు ఉపశమనం: రైతులకు సరసమైన, లాభదాయకమైన లేదా రాష్ట్ర సూచించిన ధర మేరకు రైతులకు ఎక్కువ ధర చెల్లించే చక్కెర సహకార మిల్లులకు అదనపు ఆదాయపు పన్ను విధించడం జరగదు.

17. సహకార చక్కెర మిల్లుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారం: మదింపు సంవత్సరం 2016-17 లో చక్కెర రైతులకు చేసిన చెల్లింపులను ఖర్చుగా చూపించడానికి కేంద్ర బడ్జెట్ 2023-24 వేసలుబాటు కల్పించింది. దీనివల్ల చక్కెర మిల్లులకు 10,000 కోట్ల రూపాయల వరకు ప్రయోజనం కలుగుతుంది.

18. కొత్త జాతీయ బహుళ రాష్ట్ర సహకార సంఘం: ఎంఎస్సీఎస్ చట్టం 2002 ప్రకారం నాణ్యమైన విత్తన సాగు, ఉత్పత్తి, పంపిణీ చేయడానికి ఒకే బ్రాండ్ కింద అమ్మకాలు సాగించేందుకు వీలు కల్పించే విధంగా కొత్తగా అపెక్స్ నేషనల్ మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సీడ్ సొసైటీని ఏర్పాటు అవుతుంది.

19. కొత్తగా నేషనల్ మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ ఆర్గానిక్ సొసైటీ: గుర్తించిన , ప్రామాణిక సేంద్రియ ఉత్పత్తులు ఉత్పత్తి చేయడానికి, పంపిణీ చేయడానికి,మార్కెట్ చేయడానికి ఎంఎస్సీఎస్ చట్టం, 2002 ప్రకారం అపెక్స్ నేషనల్ మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ ఆర్గానిక్ సొసైటీ ఏర్పాటు అవుతుంది.

20. నేషనల్ మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ ఎక్స్పోర్ట్ సొసైటీ: సహకార రంగం నుంచి ఎగుమతులకు ఊతమిచ్చేందుకు ఎంఎస్సీఎస్ చట్టం 2002 కింద అపెక్స్ నేషనల్ మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ ఎక్స్పోర్ట్ సొసైటీని ఏర్పాటు చేస్తున్నట్లు సహకార మంత్రి వివరించారు.

నిజామాబాద్‌లో వాహనం ఢీకొని చిరుత మృతి

నిజామాబాద్, ఫిబ్రవరి 9:నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై వాహనం చిరుతను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చిరుత అక్కడికక్కడే మృతిచెందింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అటవీ, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం చిరుతను దవాఖానకు తరలించారు. ఈఘటనకు సంబంధించి పూర్తివివరాలు తెలియాల్సి ఉన్నది.

జమ్ము&కాశ్మీర్‌లో ఖాళీ పోస్టులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: జమ్ము డ కాశ్మీర్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల గురించి మంగళవారం లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ నిత్యానంద రాయ్ దిగువ వివరాలను లిఖితపూర్వకంగా ఇచ్చారు.

ప్రభుత్వంలో నియామకాలు సహా, జమ్ము డ కాశ్మీర్ ప్రభుత్వం పలు పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చింది. కేంద్రపాలిత ప్రాంతం ఏర్పడిన తర్వాత పారదర్శక ప్రక్రియలో భారీ ఎత్తున రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను చేపట్టడం జరిగింది.

జమ్మడకాశ్మీర్ ప్రభుత్వంలో మొత్తం 33,426 గెజిటెడ్/ నాన్ గెజిటెడ్ కేటగిరీలను గుర్తించగా, డిసెంబర్ 2022 నాటికి 25,450 ఖాళీలను భర్తీ చేయడం జరిగింది. నియామకాల కోసం నియామక ఏజెన్సీలు 7,976 పోస్టులకు ప్రకటనలను ఇచ్చాయి.

ప్రభుత్వంలో ఖాళీలను గుర్తించడం, నియామకం అనేది నిరంతరంగా సాగే ప్రక్రియ. దీనినే వేగవంతమైన నియామక డ్రైవ్ కింద చేపట్టడం జరుగుతోంది.

స్థిరమైన ఆదాయ సృష్టి కోసం యూనిట్లను ఏర్పాటు చేసేందుకు సబ్సిడీతో కూడిన రుణాలతో వివిధ విభాగాల ద్వారా పలు స్వయం ఉపాధి పథకాలను అమలు చేసేందుకు నిరుద్యోగతను తగ్గించేందుకు జమ్ముడ కాశ్మీర్ ప్రభుత్వం వివిధ చొరవలను తీసుకుంది.

ఉపాధి అవకాశాల కోసం మిషన్ యూత్, గ్రామీణ ఉపాధి మిషన్, హిమాయత్, పిఎంఇజిపి, అవసర్, తేజస్విని వంటి అనేక స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 21-03-2023 వరకు ఈ పథకాల ద్వారా 2,01,299 ఉపాధులను సృష్టించడం జరిగింది.

నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఒ) నిర్వహించిన నియమితకాల శ్రామిక శక్తి సర్వే (పిఎల్ఎఫ్ఎస్) ఫలితాల ప్రకారం, ఏప్రిల్ - జూన్ 2021 కాలానికి జమ్ముడకాశ్మీర్‌లో నిర్దిష్టంగా విద్యావంతులైన యువతకు సంబంధించిన నిరుద్యోగత రేటు అంచనాలు అందుబాటులో లేవు. అయితే, నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఒ) నిర్వహించిన పిఎల్ఎఫ్ఎస్ ఆధారంగా, 15-29 ఏళ్ళ వయసున్న యువతలో అంచనా వేసిన నిరుద్యోగత రేటు జమ్ము డ కాశ్మీర్‌లో 18.3 శాతంగా ఉంది.

సైబర్ నేరగాళ్ల మోసాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: దేశవ్యాప్తంగా 'సైబర్ నేరగాళ్ల మోసాల'పై ప్రశ్నకు లోక్‌సభలో ఇవాళ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్‌కుమార్ మిశ్రా కింది లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

సైబర్ రంగం విస్తృత వినియోగం నేపథ్యంలో సైబర్ మోసాలుసహా నేరాల సంఖ్య కూడా పెరుగుతోంది. జాతీయ నేర రికార్డుల సంస్థ (ఎన్‌సిఆర్‌బి) "క్రైమ్ ఇన్ ఇండియా" పేరిట దేశవ్యాప్త సమాచార క్రోడీకరణ ద్వారా నేరాలపై గణాంక సమాచారాన్ని ప్రచురించింది. ఈ మేరకు విడుదల చేసిన తాజా నివేదిక-2021కి సంబంధించినది. అయితే, నకిలీ వెబ్‌సైట్‌ల ద్వారా జరిగే మోసాలకు సంబంధించిన కేసుల నిర్దిష్ట సమాచారాన్ని 'ఎన్‌సిఆర్‌బి' నిర్వహించదు. రాజ్యాంగంలోని ఏడో విచ్ఛేదం కింద పోలీసు, జనజీవన భద్రత రాష్ట్రాల పరిధిలోని అంశాలు. కాబట్టి సైబర్ నేరాల ముప్పును ఎదుర్కోవడానికి తగిన మౌలిక సదుపాయాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన సాధనాలు, సిబ్బంది-పోలీసు సిబ్బందికి శిక్షణ వగైరాలకు సంబంధించి ప్రాథమిక బాధ్యత ఆయా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలదే. కేంద్ర ప్రభుత్వం వాటి చట్టాల అమలు వ్యవస్థ (ఎల్ఇఎ)ల సామర్థ్య వికాసానికి తగిన సలహాలు-పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరిస్తుంది.

సైబర్ మోసాలు, నేరాల నిరోధానికి సమగ్ర-సమన్వయంతో కూడిన యంత్రాంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పన, హెచ్చరికలు/సలహాల జారీ, సామర్థ్య పెంపు/చట్టాల అమలు సిబ్బంది/ ప్రాసిక్యూటర్లు/న్యాయాధికారులకు శిక్షణ వగైరాలతోపాటు సైబర్ ఫోరెన్సిక్ సౌకర్యాల మెరుగుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా గ్రామాలు మరియు నగరాల్లో ఆరోగ్య సంరక్షణ సేవల విస్తరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:భారతదేశంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ మూడు దశల్లో అంటే సబ్ హెల్త్ సెంటర్ (అర్బన్ మరియు రూరల్), ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (అర్బన్ మరియు రూరల్) మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (అర్బన్ మరియు రూరల్)గా విస్తరించి ఉంది. నిబంధన ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 30,000 (మైదానాలలో) మరియు 20,000 (కొండలు మరియు గిరిజన ప్రాంతాలలో) జనాభా కోసం ఒక పిహెచ్‌సి మరియు 5,000 (మైదాన ప్రాంతం) మరియు 3000 (కొండలు మరియు కొండ ప్రాంతాలలో) జనాభా కోసం సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి. అలాగే 1,20,000 (మైదాన ప్రాంతం) మరియు 80,000 (కొండలు మరియు గిరిజన ప్రాంతంలో) జనాభా కోసం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి. అదేవిధంగా, డిస్ట్రిక్ట్ హాస్పిటల్ (డిహెచ్), సబ్-డిస్ట్రిక్ట్ హాస్పిటల్ (ఎస్‌డిహెచ్) మరియు ఫస్ట్ రెఫరల్ యూనిట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ద్వితీయ శ్రేణి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తాయి.

గ్రామీణ ఆరోగ్య గణాంకాలు (ఆర్‌హెచ్ఎస్) అనేది రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు నివేదించిన హెల్త్ కేర్ అడ్మినిస్ట్రేటివ్ డేటా ఆధారంగా వార్షిక ప్రచురణ. గ్రామీణ గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్న సబ్-సెంటర్లు, పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, సబ్-డివిజనల్ హాస్పిటల్, జిల్లా హాస్పిటల్ డ మెడికల్ కాలేజీల వివరాలు, అలాగే ఈ పథకం కింద ఉన్న గ్రామాల సంఖ్యను రాష్ట్ర/యుటి వారీగా ఈ క్రింది లింక్‌లో చూడవచ్చు: https://main.mohfw.gov.in/sites/default/files/RHS%202021%2022.

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ జాతీయ ఆరోగ్య మిషన్ కింద ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్‌ల (పిఐపిలు) రూపంలో స్వీకరించిన ప్రతిపాదనల ఆధారంగా మానవ వనరులకు మద్దతుతో ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్రాలు/ యూటీలకు సాంకేతిక మరియు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. నిబంధనలు మరియు అందుబాటులో ఉన్న వనరుల ప్రకారం రికార్డ్ ఆఫ్ ప్రొసీడింగ్స్ (ఆర్ఒపిలు) రూపంలో ప్రతిపాదనలకు భారత ప్రభుత్వం ఆమోదం అందిస్తుంది.

జాతీయ ఆరోగ్య మిషన్ ప్రధాన కార్యక్రమాలలో జననీ శిశు సురక్ష కార్యక్రమం (జెఎస్ఎస్‌కె), రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కె), ఉచిత ఔషధ మరియు ఉచిత డయాగ్నోస్టిక్స్ సర్వీస్ ఇనిషియేటివ్‌ల అమలు, పిఎం నేషనల్ డయాలసిస్ ప్రోగ్రామ్ మరియు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ ఫ్రేమ్‌వర్క్ అమలు ఉన్నాయి. అలాగే మాతాశిశు ఆరోగ్యం, శిశు ఆరోగ్యం, కౌమార ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, సార్వత్రిక ఇమ్యునైజేషన్ కార్యక్రమం మరియు క్షయ, హెచ్ఐవి/ఎయిడ్స్, మలేరియా, డెంగ్యూ మరియు కాలా అజర్, లెప్రసీ వంటి వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులకు సంబంధించిన అనేక ఉచిత సేవలను ఎన్‌హెచ్ఎం మద్దతుతో అందించడం జరుగుతుంది.

గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడం కోసం ఎన్‌హెచ్ఎం మద్దతుతో మొబైల్ మెడికల్ యూనిట్లు (ఎంఎంయులు) మరియు టెలిమెడిసిన్ సేవలు కూడా అందుతున్నాయి.

రాష్ట్రాల్లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు స్థానిక ప్రభుత్వం ద్వారా ఐదేళ్ల కాలంలో (2021-2026) మొత్తం రూ.70,051 కోట్ల గ్రాంట్లను అందించాలని 15వ ఫైనాన్స్ కమిషన్ నిర్దేశించింది. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పిఎం-ఏబిహెచ్ఐఎం) సబ్ హెల్త్ సెంటర్లు, అర్బన్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు, బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలు మరియు క్రిటికల్ కేర్ హాస్పిటల్ బ్లాక్‌ల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ. 64,180 కోట్లను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ (సిపిహెచ్‌సి) అందించడం కోసం దేశవ్యాప్తంగా ఉప ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆరోగ్య మరియు సంరక్షణ కేంద్రాలుగా మార్చడానికి ప్రభుత్వం రాష్ట్రాలకు మద్దతు ఇస్తుంది. 31.01.2023 నాటికి దేశవ్యాప్తంగా మొత్తం 1,56,412 హెచ్‌డబ్ల్యూసీలు అమలు చేయబడ్డాయి.

సామాజిక ఆర్థిక కుల గణన (ఎస్ఈసీసీ) ప్రకారం సుమారు 10.74 కోట్ల పేద మరియు బలహీన కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబి-పిఎంజెఏవై సంవత్సరానికి రూ. 5.00 లక్షల ఆరోగ్య కవరేజీని అందిస్తోంది.కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ విషయాన్ని తెలిపారు.

ఎమ్మెల్యేలను మరవొద్దు - మంత్రులకు జగన్ గీతోపదేశం

అమరావతి, ఫిబ్రవరి 9:ఎన్నికల సమయం దగ్గరపడుతోంది..మంత్రులంతా.. జిల్లాపై పూర్తిస్థాయిలో పట్టు సాధించాలి. ప్రత్యేకించి ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో పార్టీ యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలి. ఈ విషయంలో ఎక్కడా ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు. సమయం లేదు..ప్రతి ఒక్కరూ పార్టీ కార్యక్రమాల ను మరింత వేగవంతం చేయాలి అంటూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి మంత్రులకు సూచించారు. బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించి ఆమోదం తెలిపింది. అనంతరం సీఎం జగన్ మంత్రులతో సుమారు 40 నిమిషాల పాటు సమావేశమై జిల్లాల వారీ గా వివిధ అంశాలపై చర్చించారు. ప్రతి జిల్లాలో పార్టీ బలోపేతానికి మంత్రులు నడుం బిగించాలని సూచించారు. కొన్ని జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం లోపిస్తోందని ఎన్ని కల వేళ ఈ తరహా వ్యవహారాలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ పూర్తి బాధ్యతలు తీసుకో వాలని సీఎం జగన్ పలువురు మంత్రులకు సూచించారు. మంత్రులంతా సొంత నియోజక వర్గాలతోపా టు జిల్లా పరిధలోని అన్ని నియోజ కవర్గాల్లో పర్యటించి స్థానిక శాసనసభ్యులతో సమన్వ యం చేసుకోవాలన్నారు. ఈప్రక్రియలో అవస రమైతే రీజినల్ కో ఆర్డినేటర్ సేవలను కూడా ఉపయోగించుకోవాలన్నారు. ఆయా ప్రాంతా ల్లో పర్యటించే సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే లు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలతోపాటు సెకండ్ కేడర్ నాయకులకూ ప్రాధాన్యతనిచ్చేలా చూడా లన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎమ్మెల్యేలతోపా టు పార్టీ కేడర్‌ను కొంత మంది పట్టిం చుకోవడంలేదన్న ఫిర్యాదులొస్తున్నాయని, ఇకమీదట ఆ తరహా ఫిర్యాదులు రాకుండా మంత్రులు ఆయా జిల్లాల్లో అసవరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లాలో పార్టీ యంత్రాంగం మరింత బలోపేతం కావాలి

రానున్న ఎన్నికల్లో 175 నియోజక వర్గాల్లో విజయం సాధించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. అయితే, ఆ టార్గెట్‌ను రీచ్ కావాలంటే ఇప్పటి నుండే మంత్రులు తమవంతు పాత్ర పోషించాలన్నారు. ఆయా జిల్లాల్లో పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతంచేసే బాధ్యత మంత్రులు తీసుకోవాలన్నారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆయా జిల్లాల్లో అవసరమైన చర్యలను మంత్రులు సొంతంగా తీసుకోవచ్చన్నారు. వారి పరిధిలో పరిష్కారం కాకపోతే తమ దృష్టికి తీసుకురావలని సూచించారు. పార్టీని మరింత బలోపేతంలో మరింత దూకుడుగా వెళ్లాలన్నారు. ఈ విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చూపొద్దన్నారు. జిల్లా వ్యాప్తంగా పర్యటించడంతోపాటు ఆయా నియోజకవర్గాలకు వెళ్లే సందర్భంలో స్థానిక సమస్యలు ఏవైనా ఉంటే జిల్లా అధికారులతో అక్కడికక్కడే చర్చించి వాటిని పరిష్కరించాలన్నారు.

13న కలుద్దాం

మంత్రివర్గ సమావేశంలో కీలకమైన అంశాలపై సుదీర్ఘంగా చర్చించాల్సి రావడంతో సీఎం జగన్ మంత్రులతో రాజకీయ అంశాలు చర్చించడానికి ఎక్కువ సమయాన్ని వెచ్చించలేకపోయారు. కేవలం 40 నిమిషాలు మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో జరుగుతున్న పలు అంశాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి వారికి దిశానిర్దేశం చేశారు. అయితే మరికొన్ని జిల్లాలను ఉద్దేశించి చర్చించాల్సిన అంశాలు ఉన్నప్పటికీ సమయం లేకపోవడంతో 13వ తేదీ జరగనున్న గడప గడపకు వర్క్ షాపులో కలుద్దాం..అక్కడ కూడా ఆయా జిల్లాల గురించి మరిన్ని అంశాలపై కలిసి చర్చిద్దామని సీఎం జగన్ మంత్రులకు సూచించారు.

జగన్ నిర్ణయంతో పాతికేళ్ల కల సాకారం..

ఊహకందని నిర్ణయం..
వేలాది కుటుంబాల్లో వెలుగులు
4534 మంది 1998 డీఎస్సీ అభ్యర్థులకు టీచర్ పోస్టులు
ఏపీ కేబినెట్ ఆవేదం

అమరావతి, ఫిబ్రవరి 9:ఊహకందని నిర్ణయం.. వేలా ది కుటు-ంబాల్లో వెలుగులు నింపి.. వారి జీవితాలకు పూలబా ట వేసింది ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం. బుధవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో రాష్ట్రంలోని 4534 మం ది 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులతో సెకండరీ గ్రేడ్ టీ-చర్ల పోస్టులను కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలపడం నిజంగా ఇంత కాలంగా ఏ ప్రభుత్వం తీసుకోని నిర్ణయం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై టీ-చర్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వీరికి మిని మమ్ -టైం స్కేల్(ఎంటీ-ఎస్) వర్తింపుచేయాలన్న ప్రతిపాదనకూ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ప్రాథమిక విద్యాశాఖతో పాటు- ఖాళీలను అనుసరించి బీసీ, సోషల్ వెల్ఫే ర్ స్కూళ్లలోనూ భర్తీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 1998 డీఎస్సీలో అభ్యర్థులకు ఉద్యోగం వచ్చిందన్న శుభవా ర్తతో ఒక్కసారిగా ఆనందం, ఆశ్చర్యం రెండు కలగలపి వచ్చే శాయి. సుదీర్ఘంగా 25 ఏళ్ల పోరాటం ఫలించింది. 25ఏళ్ల క్రితం ఉద్యోగాల కోసం పోరాటాలు ప్రారంభించిన సమ యంలో 17వేల మంది ఉపాధ్యాయులు ఉంటే ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 4534 మంది మిగిలారు. దీనికి సంబందిం చిన పూర్వాపరాలు పరిశీలిస్తే 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డీఎస్సీ-1998 నోటిఫికేషన్ జారీచేసింది. తెదేప

క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

-క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం

- జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 9: (నేటినిజం ప్రతినిధి): క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి అన్నారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు నైపుణ్యాలకు పదును పెట్టేందుకు ప్రతి గ్రామపంచాయతీలో తెలంగాణ క్రీడా ప్రగతి ప్రాంగణం ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో మినీ స్టేడియాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందని ఆమె అన్నారు.గురువారం సిరిసిల్ల పట్టణం రాజీవ్ నగర్మినీ స్టేడియలో రాజన్న ప్రీమియం లీగ్- 2023 పేరుతో ఈ నెల 9,10 తేదీలలో రెండు రోజులు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ జిల్లా అదనపు కలెక్టర్ బి సత్య ప్రసాద్, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకళా చక్రపాణి తో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి అన్నారు.గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు రాజన్న ప్రీమియర్ లీగ్- 2023 పేరుతో క్రీడా పోటీలను జిల్లాలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.

క్రీడా పోటీల వల్ల గ్రామీణస్థాయి నుంచి మంచి క్రీడాకారులు పుట్టుకొస్తారన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన బోయే క్రీడాకారులకు సిఎం కేసిఆర్, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని 255 గ్రామపంచాయతీలలో తెలంగాణ క్రీడా ప్రగతి ప్రాంగణాలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటు చేసిందన్నారు.

మంత్రి కే తారక రామారావు ప్రత్యేక చొరవతో జిల్లా కేంద్రం సిరిసిల్లలో మినీ స్టేడియం ను ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో మినీ స్టేడియం ను త్వరితగతన పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి కే ఉపేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

తుర్కియేలో భూకంప ప్రభావిత ప్రాంతాల్లో అన్వేషణ-రక్షణ కార్యకలాపాల కోసం రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాల మోహరింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు తుర్కియేలో 06.02.2023నాటి భారీ భూకంప విధ్వంసం సంభవించిన ప్రాంతాల్లో అన్వేషణ-రక్షణ కార్యకలాపాల్లో తోడ్పడేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు ఇవాళ 101 మందితో కూడిన జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) సిబ్బందిసహా ప్రత్యేక శిక్షణ పొందిన శునకదళం, ఇతరత్రా పరికరాలను పంపింది. ఈ సహాయ బృందం భారత వాయుసేనకు చెందిన ప్రత్యేక విమానంలో అక్కడికి చేరుకుంటుంది. 'ఎన్డీఆర్ఎఫ్' దళం కమాండెంట్ శ్రీ గుర్మీందర్ సింగ్ నాయకత్వంలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారు. ఈ బృందాలు అన్నివిధాలా స్వీయ-నియంత్రణతో తమ కర్తవ్యం నిర్వర్తిస్తాయి. అవసరమైన అత్యాధునిక అన్వేషణ-రక్షణ, వ్యక్తిగత భద్రత పరికరాలన్నీ ఈ బృందాల వద్ద ఉన్నాయి. సహాయ-రక్షణ చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందం తుర్కియే స్థానిక అధికారులకు తోడ్పడుతుంది.

గౌరవనీయ ప్రధానమంత్రి నిర్దేశించిన మేరకు భూకంప విలయ సంక్షోభం నుంచి కోలుకోవడంలో తుర్కియే ప్రభుత్వానికి అవసరమైన అన్నిరకాల సహాయం అందించడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఆరెపల్లిలో ఉచిత పశు వైద్య శిభిరం

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 9: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీనరాజు , ఏఎంసి చైర్మన్ మిర్యాల ప్రభాకర్ రావు,వైస్ చైర్మన్ బాల్ రెడ్డి ఎంపిటీసీ బుర్ర లహరిక ఉశేఖర్ , మాజీ సర్పంచ్ మల్లేశం డైరెక్టర్ లు గుండెకార్ల నరేష్ కుమార్, పసుల జ్యోతిఉఆంజనేయులు, బండారి శ్రీనివాస్,రాజిరెడ్డి, పెండ్యాల శంకర్, తీగల దేవరాజం, గ్రామస్థులు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ క్రీడా ప్రోత్సాహక విధానాలతోనే క్రీడాకారుల రాణింపు

-షూటింగ్స్ బాల్ కాంస్య పతాక విజేత మనోజ్‌కు అభినందనలు...

- శాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

హైదరాబాద్ ఫిబ్రవరి 9 ();తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాల నుండి అనుసరిస్తున్న క్రీడా ప్రోత్సాహక విధానాలలో మన రాష్ట్ర క్రీడాకారులు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని శాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు.యాదాద్రి జిల్లా, వలిగొండ మండలం, గంగాపురం గ్రామానికి చెందిన మనోజ్ ఇటీవల ఉత్తరప్రదేశ్ ఘాజిమబాద్‌లో జరిగిన మొదటి అసియన్ షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన టీమ్ సభ్యుడు మనోజ్‌ను ఈరోజు ఛైర్మన్ ఆంజనేయగౌడ్ గారిని మర్యాదపూర్వకంగా ఆయన ఛాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా శాట్స్ ఛైర్మన్ ఆంజనేయ గౌడ్ గారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహక విధానాల వల్ల క్రీడాకారుల్లో నూతన ఉత్సాహం కలుగజేస్తుందని, వివిధ క్రీడాంశాల్లో తెలంగాణ బిడ్డలు సాధిస్తోన్న అద్భుతమైన ఫలితాలు ప్రశంసనీయమని అన్నారు.మనోజ్ (షూటింగ్ బాల్) మరిన్ని విజయాలు సాధించాలని ఆయన అభిలాషించారు. తెలంగాణ రాష్ట్రానికి కీర్తి తెచ్చిపెట్టే క్రీడాకారులకు, కోచ్‌లకు 'శాట్స్' ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందని ఆయన తెలిపారు.

కంటి వెలుగు శిబిరాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ శరత్

సంగారెడ్డి, ఫిబ్రవరి 09 (నేటి నిజం ప్రతినిధి) దృష్టి లోపాలను నివారించాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను కలెక్టర్ డాక్టర్ శరత్ గురువారం సందర్శించారు.

సంగారెడ్డి లోని ఇంద్ర నగర్ పీహెచ్సీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

శిబిరాల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. ఏ విధంగా నమోదు చేస్తున్నారన్నది ,అదే విధంగా కంటి పరీక్షలు చేసుకుంటున్న మహిళలను పరిశీలించారు.

నేత్ర పరీక్షలు చేయించుకునేందుకు ప్రతి రోజు ఎంత మంది వస్తున్నారు, కంటి అద్దాలు, మందులు సరిపడా స్టాక్ అందుబాటులో ఉన్నాయా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిబిరం వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. శిబిరానికి వచ్చే వారికి మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. ప్రతి రోజు కనీసం 250 మదికి కంటి పరీక్షలు చేయాలని, బాగా చూడాలని సూచించారు.

అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్న మహిళలతో కలెక్టర్ ముచ్చటించారు. ఇక్కడ కంటి పరీక్షలు చేస్తున్నట్లు ఎవరు చెప్పారు? ఎలా చూస్తున్నారు అంటూ అడిగారు.

ఏ ఎన్ ఎం,అంగన్వాడి టీచర్ ఇంటికి వచ్చి చెప్పారని, ఈ రోజు వచ్చి చూపించుకున్నానని కలెక్టర్ కు తెలిపారు.

పైసలు లేకుండా ఫ్రీగా మంచిగా చూస్తున్నారని, తనకు దూరం చూపు కు సంబంధించిన అద్దాలు అవసరమని చెప్పారని,వారంలోగా అద్దాలు రాగానే ఇస్తారని చెప్పినట్లు తెలిపింది.

ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా ఇతరులను ప్రోత్సహించాలని కలెక్టర్ వారికి సూచించారు.

ధరణిలో భూ సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 9: భూ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన 'ధరణి ' పథకం ఎంతో మందికి ప్రయోజనకరంగా మారిందని జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో రెవెన్యూ విభాగం పై ఆయన మాట్లాడారు. రెవెన్యూ అంటే ఒకప్పుడు మాల్‌గుజారీ, ఉమర్ గుజారీగా ఉండేదని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ క్షేత్ర స్థాయిలో పక్కగా ఆలోచన చేసి సమస్యలు తొలగించేందుకు రికార్డుల ప్రక్షాళన చేసినట్లు వివరించారు.

ధరణి వల్ల 96శాతం భూ సమస్యలు పరిష్కారం అయ్యాయని వెల్లడించారు. భూ సమస్యలు పరిష్కారం కావడంతో 65 లక్షల రైతు కుటుంబాల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు పడుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు ధనవంతులు అర్బన్ ఏరియాలో ఉండే వారని సీఎం కేసీఆర్ ధరణి తీసుకురావడంతో ప్రజలు గ్రామాల్లో భూములు కొనుగోలు చేసి వ్యవసాయ క్షేత్రాలవద్ద ఫాంహౌజ్‌లు నిర్మించుకుంటున్నారని వివరించారు.

గతంలో డబ్బులు పెట్టి భూములు కొనుగోలు చేసిన వారు మ్యుటేషన్, వారసుల సంతకాల వల్ల ఇబ్బందులు ఏర్పడేవని ఇప్పుడు అలాంటి సమస్యలు లేవన్నారు. భూ సమస్యలు దాదాపు పరిష్కారం కావడంతో అర్బన్ ఏరియాలో ఉన్న ధనవంతులు గ్రామాల్లో వ్యవసాయ భూములు కొనుగోలు చేస్తున్నారని, దీంతో గ్రామాల్లో భూముల ధరలు పెరిగి సంతోషంగా ఉన్నారని తెలిపారు.

బెల్లం వేణుని వెంటనే అరెస్ట్ చేయాలి

- సీపీకి వినతి పత్రాన్ని అందజేసిన ఐక్యవేదిక నాయకులు

ఖమ్మం, ఫిబ్రవరి 9: (నేటినిజం ప్రతినిధి): బహుజన వర్గానికి చెందిన దేవాదాయ శాఖలో అధికారిగా పనిచేస్తున్న రెంటాల సమతను నోటికి వచ్చినట్టు తన ఇష్టానుసారంగా మాట్లాడి, విచక్షణారహితంగా మనసుని గాయపరిచి, ఆత్మహత్యా ప్రయత్నానికి కారణమైన బెల్లం వేణును వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ యాక్ట్ పెట్టి కఠినంగా శిక్షించాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఖమ్మం పోలీస్ కమిషనర్ ని గురువారం ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయం పై పోలీస్ కమిషనర్ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్స్ పెరుగు వెంకటరమణ, బద్రు నాయక్, రెహమాన్, బి. పద్మ చారి, నకిరేకంటి సంజీవరావు, షేక్ మస్తాన్, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, మాల మహానాడు నాయకులు దానరి శ్రీనివాస్, కాకుమాని రామారావు, గాదరి బాబు, అఖిల్, ఉపేంద్ర నాయక్, రమ్య, స్వరూప, అడ్వకేట్ నజీమా, తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ విద్యా సంస్థల్లో ఉత్తమ ఫలితాల సాధనకు సమష్టి కృషి చేయాలి : జేఈవో



తిరుపతి , ఫిబ్రవరి 9: టీటీడీ విద్యా సంస్థల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి సమష్టి కృషి చేయాలని జేఈవో సదా భార్గవి పిలుపునిచ్చారు. తిరుపతి లోని పద్మావతి విశ్రాంతి గృహంలో గురువారం టీటీడీ విద్యాసంస్థల పై ఆమె సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ టీటీడీ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించేందుకు కృషిచేయాలని ఆదేశించారు. పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలు ఇతర విద్యా సంస్థల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తే విద్యార్థుల నుంచి మరింత ఉత్తమ ఫలితాలు ఆశించవచ్చని అన్నారు.

జియో సహకారంతో రూపొందించిన విద్యార్థుల సాఫ్ట్‌వేర్‌ను అన్ని విద్యాసంస్థల్లో అమలు చేయాలని, ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి మూడు నెలలే సమయం ఉన్నప్పటికీ, విద్యార్థులకు మోటివేషన్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తరగతులు నిర్వహించాలన్నారు. ఇందుకోసం నిష్ణాతులైన శిక్షకులను ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు.

తంజావూరు సరస్వతి మహల్ లైబ్రరీలోని పుస్తకాలుతెప్పించి వాటిని తెలుగులోకి అనువాదం చేసి బోధించడం ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించవచ్చని అభిప్రాయపడ్డారు. శిల్ప కళాశాల కాంపౌండ్ వాల్, ఆర్చి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎస్వీ సంగీత, నృత్య, నాదస్వర కళాశాలలో వాగ్గేయకారుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు.

ఎస్వీ డబ్ల్యూపాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు మరింత మెరుగైన శిక్షణ అందించి, వారికి మంచి ప్లేస్మెంట్స్ వచ్చేలా వివిధ కంపెనీలతో ఎంఓయూలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో డాక్టర్ భాస్కర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ మనోహర్, ఎలక్ట్రికల్ డీఈ సరస్వతి తో పాటు వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా అత్యధికంగా 7.5% రాబడులు.

హైదరాబాద్, ఫిబ్రవరి 9: గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా అత్యధికంగా 7.5% రాబడులను పొందవచ్చుసరైన పెట్టుబడి పథకం అయితే అత్యధిక రాబడులను అందించడంతో పాటుగా పన్ను ప్రయోజనాలను సైతం అందిస్తుంది. తద్వారా మీరు ద్రవ్యోల్బణ పరిస్థితిలను అధిగమించడంతో పాటుగా మీ కొనుగోలు శక్తిని సైతం కొంతకాలానికి మెరుగుపరుచుకోవచ్చు. "గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్‌లో వినూత్న అంశమేమిటంటే ఇవి రిస్క్ ఫ్రీ రాబడులను మార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం లేకుండా అందిస్తాయి. అత్యధిక, పన్నురహిత మరియు పెట్టుబడులపై గ్యారెంటీడ్ రాబడులు ఈ ప్లాన్‌కు మదుపరుల నడుమ అత్యంత ప్రాచుర్యం కల్పించాయి. నూతన తరపు ప్లాన్స్‌లో రాబడులు 7.5%గా ఉంటాయి. దీర్ఘకాలపు సంపద సృష్టిలో ఇది ఆకర్షణీయంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా మార్కెట్‌లో సంప్రదాయపరంగా లభించే పెట్టుబడి అవకాశాలతో పోలిస్తే ఇది ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ ప్రొడక్ట్‌లోని జీవిత భీమా అంశం కేవలం పన్ను ఆదా చేయడంతో పాటుగా ఆధారపడిన వారికి రక్షణ సైతం అందిస్తుంది. ఈ ఫీచర్లు గ్యారెంటీడ్ రిటర్న్స్ ప్లాన్స్‌ను సమగ్రమైన పెట్టుబడి అవకాశంగా మారుస్తుంది" అని వివేక్ జైన్, హెడ్? ఇన్వెస్ట్‌మెంట్స్, పాలసీబజార్ డాట్ కామ్ అన్నారు.ఎఫ్‌డీ, ఆర్‌డీ మరియు పీపీఎఫ్‌లతో పోలిస్తే గ్యారెంటీడ్ లేదా ఫిక్స్‌డ్ రిటర్న్ ప్లాన్స్ వల్ల కలిగే ప్రయోజనాలు:గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్స్‌ను ఎఫ్‌డీలతో పోల్చినప్పుడు : ఎఫ్‌డీలలో పెట్టుబడులను పెద్దమొత్తంలో పెట్టాల్సి ఉంటుంది. ఇన్వెస్ట్‌మెంట్ కాలంలో ఇన్వెస్టర్ మరణించిన ఎడల పెట్టుబడిపై ప్రభావం ఉండదు. కానీ ప్రీ మెచ్యూర్ విత్‌డ్రాయల్ చేస్తే ఎఫ్‌డీ వడ్డీలపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. నామినీ లేదా ఆధారపడిన వ్యక్తులు అతి తక్కువ రాబడులను పొందుతారు.గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్స్ తో ఆర్‌డీలను పోలిస్తే : పీరియాడిక్ ప్రీమియం చెల్లింపులు, గ్యారెంటీడ్ లేదా ఫిక్స్‌డ్ రిటర్న్ ప్లాన్స్ ఆర్‌డీల్లాగానే ఉంటాయి. అయితే ఆర్‌డీల్లో ఒకవేళ ఇన్వెస్టర్ చనిపోతే పెట్టుబడులు ఆగిపోతాయి. తద్వారా మెచ్యూరిటీ విలువ కూడా తక్కువగా వస్తుంది. మరోవైపు భీమా కవరేజీ కారణంగా, గ్యారెంటీడ్ లేదా ఫిక్స్‌డ్ రిటర్న్ ప్లాన్ ఎలాంటి పన్ను భారం లేకుండా పూర్తి మెచ్యూరిటీ విలువ అందిస్తుంది.గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్స్‌తో పీపీఎఫ్‌లను పోల్చినప్పుడు : సాధారణంగా ఎఫ్‌డీ, ఆర్‌డీ రేట్లతో పోలిస్తే పీపీఎఫ్‌లు ఎక్కువ వడ్డీ రేటు అందిస్తాయి. గ్యారెంటీడ్ లేదా ఫిక్స్‌డ్ రిటర్న్ ప్లాన్స్ ఇప్పుడు ఈఈఈ ట్యాక్స్ హోదాను పీపీఎఫ్‌లా ఆస్వాదిస్తున్నాయి. కొన్ని ప్లాన్స్‌లో ఎఫ్‌డీలు, ఆర్‌డీల కంటే అత్యధిక రేట్లు వస్తాయి.రాబడి రేటు పీపీఎఫ్ రేట్ ను సెప్టెంబర్ 2022తో ముగిసిన త్రైమాసానికి 7.1 %గా నిర్ణయించారు. దీనిని ప్రతి త్రైమాసం సమీక్షిస్తారు. గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్స్‌లో మదుపరులు 7.2% రాబడులను 10 సంవత్సరాల పాటు పొందవచ్చు.

ఘనంగా ముగిసిన శ్రీ లింగమంతుల స్వామి జాతర

- కొలిచిన వారికి కొంగు బంగారంగా పెద్దగట్టు జాతర

- మూడేళ్ళ కొకసారిగా.. లక్షలాది మంది యాదవుల పూజలతో ముగుస్తోంది

- ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు

ఖమ్మం, ఫిబ్రవరి 9: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ వ్యాప్తంగా లక్షలాదిమంది యాదవుల కుటుంబాలతో సూర్యపేట జిల్లా దురాజ్పల్లి శ్రీ లింగమంతుల స్వామి వారి వద్దకు చేరుకొని యాదవ కుల సాంప్రదాయ పద్ధతిలో ఫిబ్రవరి 5 నుండి 9వరకు, 5 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి కొలిచిన వారికి కొంగు బంగారంగా మార్చే మహిమగల తండ్రి శ్రీ లింగమంతుల స్వామి అని తెలంగాణ యాదవ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు అన్నారు. ఈ జాతర కొత్త గంపలో, బోనాలతో, గజ్జెల్లాగులతో అడుగులో అడుగు వేస్తూ.. అందరూ అడుగులు వేసుకుంటూ.. డోలు దెబ్బలతో స్వామి వారి ప్రదక్షణలో స్వామి వారికి బోనం సమర్పిస్తారు. అదేవిధంగా మూడు సంవత్సరాల మేకపోతులు, గొర్రె పొటేళ్లు స్వామివారికి సమర్పిస్తారు. కొలిచిన వారికి కొంగు బంగారంగా దురాజ్పల్లి పెద్దగట్టు జాతర ప్రత్యేకంగా నిలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇది రెండో అతిపెద్ద జాతర, కుల, మత, ప్రాంత భేదం లేకుండా భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకుంటారు. పాడిపంటలు గొర్రెలు, మేకలు, పశువులు సమస్తలోక సుఖినోభవంతు అంటూ.. ఓ లింగో అంటూ.. భక్తులు ప్రదక్షిణలు చేస్తుంటారు. లక్షలాదిమంది జన సంద్రోహంతో మొక్కులు తీర్చుకుంటారు. లింగమంతుల జాతర మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్నటువంటి జాతర ఇది. కొన్ని సంవత్సరాలుగా యాదవ సాంప్రదాయ పద్ధతిలో చేయడం ఒక ప్రత్యేకత అన్నారు. స్థానిక యాదవ సంఘం నాయకులతో కలిసి స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకోవడం గొప్ప అనుభూతి అన్నారు లింగరాజు యాదవ్.

కేటిఆర్‌ని కలిసిన బాణోత్ మదన్ లాల్

ఖమ్మం, ఫిబ్రవరి 9: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు బి ఆర్ యస్ పార్టీ అభివృద్ధి తో పాటు పలు విషయాలపై చర్చించారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.